# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 136 | గురువారం 15-05-2025 | పేజీలు : 12 | వెల - 3




## ఏపీ ఓడరేవులను అభివృద్ధి చేయండి




### కేంద్ర మంత్రి సోనోవాల్‌కు రామ్మోహన్‌నాయుడు విజ్ఞప్తి

ఏపీలోని ఓడరేవులు, షిప్పింగ్ హార్బర్లలో మౌలిక సదుపాయాలను అభివ ృద్ధి చేయాలని కేంద్ర ఓడరేవులు, షిప్పిం గ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేంద్ర రవాణా శాఖ కార్యాలయంలో సోనోవాల్‌ను ఏపీ ప్రభుత్వ అధికారులతో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కలిశారు. ఈ భేటీలో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో నౌకాశ్రయం, ఓడరేవు మౌలిక సదుపాయాల అభివ ృద్ధిపై చర్చించారు. లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీని అభివ ృద్ధి చేయాలన్న దిశగా ఉప్పు భూములను గుర్తించి వాటిని సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉందని సోనోవాల్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఓడరేవుల అభివ ృద్ధి ద్వారా మెరైన్ ఇన్నోవేషన్‌కు ఏపీ కేంద్ర బిందువుగా మారేలా చర్యలు తీసుకోవాలని కోరామని మంత్రి తెలిపారు.


## జూన్ 21న విశాఖకు మోదీ





# కవిత కొత్తపార్టీ!

బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఫ్యామిలీపై కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్‌రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ఎమ్మెల్సీ కవిత కొత్తపార్టీ పెట్టబోతున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌లో కవిత ఒంటరి అయ్యారని, తీవ్ర అసంత ృప్తితో ఉంటున్నారని చెప్పారు. ఈ మేరకు బుధవారం మీడియాతో మాట్లాడిన సామ.. కవితకు కల్వకంట్ల ఇంటితోనే పోరు మొదలైందని, కవిత కొత్త పార్టీని కాంగ్రెస్ స్వాగతిస్తుందన్నారు. కవిత బీఆర్ఎస్‌లో ఏకాకి అయ్యారని, అందుకే తన అసంత ృప్తి మొత్తాన్ని కేసీఆర్‌కు రాసిన లేఖలో వివరించారని ఆరోపించారు. అయితే కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే ఆ లేఖ బహిర్గతమైందని చెప్పారు. 'కవిత కొత్త పార్టీ పెడితే కాంగ్రెస్ స్వాగతిస్తుంది. కానీ కేసీఆర్ లాగా నిరంకుశంగా వ్యవహరిస్తే ఊరుకోం. కవితను లోపలేసిన బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ కవితకు మింగుడుపడట్లేదు. బీజేపీపై కొట్లాడే స్వేఛ్ఛ కవితకు బీఆర్ఎస్‌లో లేదు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే దమ్ము బీఆర్ఎస్‌కు ఉందా? కవితకు వచ్చిన దుస్థితే బీఆర్ఎస్‌లో అందరికీ వస్తుంది' అంటూ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం స ృష్టించారు. పదేళ్ల పాలనపై అసంత ృప్తి.. అలాగే గత కొన్నిరోజులుగా కవిత తన తండ్రి కేసీఆర్ పదేళ్ల పాలన విధానాలపై అసంత ృప్తి వెళ్లగక్కుతున్నారన్నారు. సామాజిక తెలంగాణ సాధనలో, మహిళా సమానతలో బీఆర్ఎస్ విఫలమైందని



# మెట్రో రుణ సంప్రదింపులు

**విజయవాడ, విశాఖలకు 12 వేల కోట్లు**

**పలు బ్యాంకులు ఆసక్తి వ్యక్తీకరణ**

**ఏఐఐబీ బ్యాంకుతో ఏఎంఆర్‌సీ ఎండీ చర్చలు**

విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులపై ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ వేగంగా అడుగులు వేస్తోంది. రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇప్పటికే జనరల్ కన్సల్టెంట్ నియామకానికి టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. తాజాగా రుణ సమీకరణపై ద ృష్టి సారించింది. రెండు మెట్రోల నిర్మాణానికి రూ.12 వేల కోట్ల రుణం... విజయవాడ మెట్రో కోసం రూ.5,900 కోట్లు, విశాఖపట్నం మెట్రో కోసం రూ.6,100 కోట్లు అవసరమవుతుందని అంచనా. తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేసే బ్యాంకులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామక ృషా?రెడ్డి సంప్రదింపులు జరుపుతున్నారు.

# మేయర్ మున్సిపల్ ఛైర్మన్‌లపై వేటు



### మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ కిశోర్, కడప మేయర్ సురేశ్‌బాబులకు ఉద్వాసన

### వైసీపీకి భారీ షాక్... ఇద్దరూ ఆ పార్టీ నేతలే

అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వైసీపీ నేతలు, కడప మేయర్ కె.సురేశ్ బాబు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్‌లను ఆయా పదవుల నుంచి తొలగిస్తూ మున్సిపల్, పట్టణాభివ ృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కడప మేయర్‌గా ఉన్న కె.సురేశ్‌బాబు తన కుటుంబ సభ్యులకు చెందిన కాంట్రాక్టు సంస్థ ద్వారా కార్పొరేషన్ పరిధిలో పనులు చేపట్టి అవినీతికి పాల్పడ్డారని ప్రభుత్వం గుర్తించింది.

# రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్



**దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు 16న మంత్రి లోకేశ్ శంకుస్థాపన**

**ప్రజాప్రభుత్వంలో పెద్దఎత్తున తరలివస్తున్న పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు**

**ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ తో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్

# కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం



తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలేలా చేశాయి. ఉసురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా చేపట్టిన ఆపరేషన్‌లో మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించినట్లు సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం ప్రకటించారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను బుధవారం బీజాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వెల్లడించారు. సుమారు 21 రోజుల పాటు సాగిన ఈ కీలక ఆపరేషన్‌లో మ ృతి చెందిన 31 మంది మావోయిస్టులలో 16 మంది మహిళలు ఉన్నారని అధికారులు తెలిపారు. హతమైన మావోయిస్టులపై ప్రభుత్వం గతంలో మొత్తం రూ.1.72 కోట్ల రివార్డును ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ ఎదురుకాల్పులు, ఆపరేషన్ క్రమంలో 18 మంది భద్రతా సిబ్బంది గాయపడినట్లు వెల్లడించారు. మరణించిన మావోయిస్టులలో ఇప్పటివరకు 20 మందిని గుర్తించామని, మరో 11 మందిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలం నుంచి 35 అత్యాధునిక ఆయుధాలను కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 21వ తేదీన ప్రారంభమైన కర్రెగుట్ట ఆపరేషన్ మే 11వ తేదీ వరకు కొనసాగిందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం 174 మంది కరడుగట్టిన మావోయిస్టుల మ ృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## కడప మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది: సీఎం



కడపలో తొలిసారిగా నిర్వహిస్తున్న మహానాడు చరిత్రలో గుర్తుండిపోతుందని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడు నిర్వహణ కమిటీ బాధ్యులు, ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ.. రాయలసీమను దశాబ్దాల తరబడి పట్టిపీడిస్తున్న ఫ్యాక్షన్ భూతాన్ని సమూలంగా అంతం చేసిన చరిత్ర

# రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో

# రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ ఛైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఎఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

# మేయర్ మున్సిపల్ ఛైర్మన్‌లపై వేటు

ఈ క్రమంలో మేయర్ పదవి నుంచి ఆయనను తొలగిస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 'వర్ధిని కన్‌స్ట్రక్షన్' పేరుతో కడప కార్పొరేషన్‌లో పలు పనులు మేయర్ చేపట్టారని, ఈ పనుల్లో అవకతవకలు ఉన్నాయని ఆరోపిస్తూ ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. పదవిలో ఉన్న వ్యక్తులు, వారి కుటుంబ సభ్యుల పేరిట స్థానిక సంస్థల్లో పనులు చేపడితే అనర్హత వేటు పడుతుందని తెలిసినా కార్పొరేషన్‌లో పనులు చేపట్టారని ఎమ్మెల్యే మాధవి ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మేయర్ సురేశ్‌బాబుపై అన్ని కోణాల్లోనూ విచారణ జరిపిన ప్రభుత్వం అవినీతికి పాల్పడ్డారని గుర్తించి ఆయనను పదవి నుంచి తొలగించింది.

**మున్సిపల్ ఛైర్మన్ పదవి నుంచి తురకా తొలగింపు** పల్నాడు జిల్లా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక ృష?రెడ్డి ప్రధాన అనుచరుడు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నిర?యం తీసుకుంది. మున్సిపల్ ఛైర్మన్ పదవిని తురకా కిశోర్ దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపింది. మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 60(1) ఉల్లంఘించారని నిర్ధారించారు. అంతేకాకుండా అనుమతి లేకుండా వరుసగా 15 కౌన్సిల్ సమావేశాలకు గైర్హాజరయ్యారు. తురకా కిశోర్ పిన్నెల్లి రామక ృష?రెడ్డి అండ చూసుకొని ఎన్నో నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. 2022లో డిసెంబరు 16న మాచర్లలోని టీడీపీ కార్యాలయాన్ని తగలబెట్టిన కేసులో తురకా కిశోర్‌తోపాటు అతడి సోదరుడు శ్రీకాంత్‌పై కేసులు నమోదయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పిన్నెల్లి సోదరుల అండదండలు చూసుకొని తురకా కిశోర్, శ్రీకాంత్‌లు విచ్చలవిడిగా రెచ్చిపోయారు. 2022 డిసెంబరు 16న ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అప్పటి టీడీపీ మాచర్ల ఇన్‌చార్జి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న జూలకంటి బ్రహ్మానందరెడ్డిపై వారు హత్యాయత్నంకు ఒడిగట్టారు.

పోలింగ్ మరుసటి రోజు కారంపూడిలో సీఐ నారాయణస్వామిపై దాడి, పోలింగ్ రోజు బూత్‌ల వద్ద టీడీపీ నేతలపై దాడితోపాటు, గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పరిశీలకులుగా మాచర్ల నియోజకవర్గ పర్యటనకు వచ్చిన టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న, బొండా ఉమ, న్యాయవాదిలపై దాడి చేసి తురకా కిశోర్ హత్యాయత్నంకు తెగబడ్డారు. తురకా బ్రదర్స్‌పై దాదాపు 10 కేసులు దాకా నమోదయ్యాయి. ఎన్నికల్లో టీడీపీ విజయంతో తురకా సోదరులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఏడు నెలలపాటు గాలించి హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ప్రస్తుతం పీడీ యాక్టు అమలు కావడంతో తురకా కిశోర్ రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

**తురకా కిశోర్ గ్యాంగ్‌పై హత్యాయత్నం కేసు** పల్నాడు జిల్లా మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్, అతని అనుచరులపై పట్టణ పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదైంది. తమ ఇంటి స్థలాన్ని తురకా కిశోర్, అతని అనుచరులు కబ్జా చేశారని

టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో మంత్రులకు పట్టణానికి చెందిన చల్లా శివకుమార్ ఫిర్యాదు చేశారు. పట్టణంలోని తన కుమార్తెకు ఇచ్చిన ఇంటిని ఆక్రమించుకుని కూల్చివేసి, అడ్డుకున్న తమపై దాడి చేసి చంపుతామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మాచర్ల పట్టణ పోలీసులు తురకా కిశోర్‌తోపాటు మరో ఐదుగురిపై ఐపీసీ 109, 290, 307, 327, 34, 386, 427, 447 సెక్షన్లు, నాలుగు ఏపీఎల్‌జీఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# ఉత్తరకోస్తాలో వర్షం.. సీమలో భగభగ

### మరో రెండు రోజులు భిన్న వాతావరణం

### నేడు ఉత్తరకోస్తా, రేపు సీమలో భారీ వర్షాలు

వాతావరణ అనిశ్చితి నెలకొనడంతో ఉత్తరకోస్తాలో క్యుములోనింబస్ మేఘాలు ఆవరించాయి. ఈ ప్రభావంతో పలుచోట్ల పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. మామిడి, ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. ఏలూరు జిల్లాలోనూ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఏకధాటిగా కుండపోతగా వర్షం కురిసింది. ఏలూరులోనూ ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఏలూరు అర్బన్ ప్రాంతంలో 79.4, ఏలూరు రూరల్ మండలంలో 55.4, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం జగ్గిలబొంతులో 53.25, శ్రీకాకుళం మండలం రాగోలులో 49.25, శ్రీకాకుళం నగరంలో 47.27, ఏలూరు జిల్లా పూళ్లలో 44.5, ఏలూరులో 34.5, మన్యం జిల్లా పాలకొండలో 32.7 మి.మీ. వర్షపాతం నమోదైంది. మరోవైపు కోస్తా, రాయలసీమలో ఎండ తీవ్రత, ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ప్రకాశం జిల్లా పొనుగోడు, కొనకనమిట్ల, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.8, పల్నాడు జిల్లా కాకానిలో 42.7, బాపట్ల జిల్లా కొమ్మాలపాడులో 42, నెల్లూరు జిల్లా దగదర్తిలో 41.7, నంద్యాల జిల్లా బొల్లవరంలో 41.6 డిగ్రీల గరిష' ఉషో?గ్రతలు నమోదయ్యాయి. గురువారం కోస్తా, రాయలసీమల్లో ఎక్కువచోట్ల వర్షాలు కురుస్తాయని, ఉత్తరకోస్తాలో అక్కడక్కడ ఈదురుగాలులు, పిడుగులతో భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో మరో రెండు రోజులు భిన్నమైన వాతావరణం ఉంటుందని విపత్తు



నిర్వహణ సంస్థ తెలిపింది. మన్యం, శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లోని 35 మండలాల్లో వడగాడ్పులు ఉంటాయని తెలిపింది.

# సమగ్ర విత్తన చట్టం ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా అన్వేష్‌రెడ్డి

తెలంగాణ సమగ్ర విత్తన చట్టం- 2025 ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముసాయిదా కమిటీ కన్వీనర్‌గా సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్ నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా న్యాయవాది ఎం.సునీల్ కుమార్, జయశంకర్ వర్సిటీ విత్తన విభా గం డైరెక్టర్ డాక్టర్ నగేశ్ కుమార్, సుస్థిర వ్యవసాయ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామాంజనేయులు, వ్యవసాయశాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ రంగ నిపుణులు డి.నరసింహారెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి సిఫార్సుల మేరకు... రాష్ట్రంలో సమగ్ర విత్తనచట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర?యించిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసినట్లు



## కడప మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది: సీఎం

టీడీపీదని తెలిపారు. ఎడారిగా మారుతున్న అనంతపురం జిల్లాకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి తాగు, సాగునీరు ఇచ్చామని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సీమలో కరువుకు సమాధానం చెప్పామని వివరించారు. రాయలసీమలో పరిశ్రమలు, డెయిరీలు అభివ ృద్ధి చేస్తున్నామని, హార్టికల్చర్‌లో వచ్చే మార్పులతో సీమ రైతులు కోనసీమ రైతులను అధిగమిస్తారని అన్నారు. పార్టీ నేతలు ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చర్చ పెట్టాలని సూచించారు. ఈ నెల 18, 19, 20 తేదీల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 22, 23 తేదీల్లో పార్లమెంట్ నియోజకవర్గాల్లో మినీ మహానాడులను నిర్వహించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

# ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ'!

కవిత ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి వచ్చినపుడు ఎవరినీ వదిలేది లేదని ప్రతిజ్ఞ చేసిన కవిత.. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేయకుండా సొంత కుటుంబమే అడ్డుకుంటుందన్నారు. దీంతో కవిత తట్టుకోలేకపోతున్నారని, రాజకీయంగానూ బీఆర్ఎస్ లో కవితను అణిచివేస్తున్నట్లు చెప్పారు.

**కల్వకుంట్ల కుటుంబంలో పురుషాధిక్యత** బీఆర్ఎస్ పార్టీ వేలకోట్ల ఆస్తులను కేటీఆర్ చేతికి, ఆయన పిల్లలకే అప్పగిస్తున్నారు. కానీ కవితకు, ఆమె పిల్లలకు అందకుండా పోయే పరిస్థితి ఉందని, దీంతో కవిత ఆందోళన చెందుతుందన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో పురుషాధిక్యత కొనసాగుతోందని, ఆ వాస్తవాన్ని కవిత గ్రహించారని సామా ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేటీఆర్ తన తదుపరి రాజకీయ వారసుడన్నట్లుగా వేదికపై ఆయన ఫోటో మాత్రమే పెట్టడం ఇందుకు నిదర్శనం అన్నారు.

**ఆధిపత్య పోరు..** మహిళలు రాజకీయంగా రాణించాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. అలాగే కేసీఆర్ కుటుంబంలోని అంతర్గత రాజకీయ ఆధిపత్య పోరును కవిత బయటపెట్టాలని సామా కోరారు. బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ విలీనం ఆరోపణలు.. బీజేపీ, బీఆర్ఎస్ లకే వర్తిస్తాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, బీఆర్ఎస్ కుంభకోణాలపై విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసుల్లో బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు ఈడీని ఎంటర్ చేస్తూ, బీజేపీ విచారణకు ఆటంకాలు కలిగిస్తోందని ఆరోపించారు.

# మెట్రో రుణ సంప్రదింపులు

మంగళవారం సాయంత్రం బీజింగ్ కేంద్రంగా పనిచేస్తున్న ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టమెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) ప్రతినిధులు సంతోశ్, పాస్కల్ రసెల్‌తో విజయవాడలోని తన కార్యాలయంలో రామక ృష?రెడ్డి సమావేశమయ్యారు. సమావేశానికి ముందు బ్యాంకు ప్రతినిధులు విజయవాడలోని ప్రతిపాదిత మెట్రో కారిడార్‌ల మార్గాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బస్‌స్టేషన్ నుంచి గన్నవరం వరకూ ఉన్న 26 కి.మీ కారిడార్‌ను, బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ఉన్న 12 కి.మీ కారిడార్‌ను పరిశీలించారు. కేఎఫడబ్ల్యూ బ్యాంక్, ఏఎఫడీ బ్యాంకు, జైకా బ్యాంకులతో పాటు ఏడీబీ, ఎన్‌డీబీ, ప్రపంచ బ్యాంకులు కూడా రుణం ఇచ్చేందుకు ముందుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో తక్కువ వడ్డీ, మెట్రో ప్రాజెక్ట్ త్వరగా పూర్తయ్యేందుకు సహకరించే బ్యాంకులను గుర్తించిన తర్వాత చర్చలు జరపనున్నారు.

# జూన్ 21న విశాఖకు మోదీ

విశాఖపట్నంలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సీఎస్ విజయానంద్ సంబంధితశాఖల అధికారులతో ప్రాథమికంగా సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈశా ఫౌండేషన్, యోగా స్పోర్ట్స్ అసోసియేషన్, వివిధ విశ్వవిద్యాలయాలు తదితర సంస్థల భాగస్వామ్యంతో సుమారు 2 లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# సీఎంతో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ భేటీ



రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందీప్‌కుమార్ సుల్తానియా బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మొన్నటివరకు రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉండడంతో సందీప్‌కుమార్ ఆశాఖలోనే ఒక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే ఇటీవల రామక ృష?రావు కొత్త సీఎసగా నియమితులైయ్యారు. దీంతో సందీప్ కుమార్ సుల్తానియాకు పూర్తిస్థాయి ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సీటీ స్కాన్, ఎంఆర్ఐ యంత్రాలేవి?

దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలలకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కళాశాలల్లో మౌలిక సదుపాయాల లేమి, అధ్యాపకుల కొరతతో పాటు వివిధ అంశాలపై వారంలో వివరణ ఇవ్వాలంటూ తాజాగా ఈమెయిల్స్ పంపింది. రాష్ట్రంలో 20కిపైగా ప్రభుత్వ వైద్య కళాశాలకు నోటీసులు అందాయి. ఆయా కళాశాలల్లో 90 శాతం కొత్తవే ఉన్నాయి. ముఖ్యంగా అనుబంధ ఆస్పత్రుల్లో సీటీ స్కాన్, ఎంఆర్ఐ యంత్రాలు లేకపోవడం, అధ్యాపకుల కొరత, శస్త్రచికిత్సలు, ఓపీ, ఐపీలు తక్కువగా ఉండటం, ఆయా లెక్కల్లో తేడాలుండటంతో షోకాజ్ నోటీసులిచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో మొత్తం ప్రైవేటు కాలేజీలు 28 ఉండగా.. అందులో మెజార్టీ కళాశాలలకు కూడా నోటీసులందినట్లు తెలుస్తోంది.

**రోజు వారీ నివేదికలను ఏడీఆర్‌తో పోల్చి** వైద్య కళాశాలలు, అనుబంధ ఆస్పత్రులు ప్రతీ యేటా విధిగా వార్షిక బహిర్గత నివేదిక (ఏడీఆర్)ను ఎన్ఎంసీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. అంటే ఆ ఏడాది తమ ఆస్పత్రిలో నమోదైన అవుట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ వివరాలు, చేసిన శస్త్రచికిత్సలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, పడకల సంఖ్య, అధ్యాపకుల వివరాలు, సీట్ల సంఖ్యతో సహా అన్ని వివరాలను తెలపాల్సి ఉంటుంది. అలాగే ప్రతి బోధనాస్పత్రి కూడా రోజువారీ ఆయా వివరాలను కేంద్రం నిర్వహించే హెల్త్ మేనేజ్‌మెంట్ ఇనార్మేషన్ సిస్టం (హెచ్ఎంఐస) పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇలా రోజువారీగా అప్‌లోడ్ చేసే వివరాలతో, ఏడీఆర్ నివేదికలోని గణాంకాలు సరిపోలాలి. అలా కుదరని పక్షంలో ఆ వ్యత్యాసాలపై వివరణ ఇవ్వాలంటూ ఎన్ఎంసీ నోటీసులు జారీ చేస్తుంది. తాజాగా అలాగే దేశవ్యాప్తంగా కాలేజీలకు నోటీసులు పంపింది. ఇప్పుడు ఆయా కాలేజీలు పంపే వివరణకు ఎన్ఎంసీ సంత ృప్తి చెందితే సరి.. లేదంటే వైద్య విద్య నిబంధనల ప్రమాణాల నిర్వహణ చట్టం-2023 నిబంధనల మేరకు రూ.కోటి వరకు జరిమానా విధిస్తామని ఆ షోకాజ్ నోటీసుల్లో పేర్కొంది. అయితే సర్కారు వైద్య కళాశాలల తరఫున ప్రభుత్వమే అఫిడవిట్ ఇస్తుందని.. లోపాలను సరిదిద్దుకునేందుకు మరో అవకాశమివ్వాలని కోరితే.. ఎన్ఎంసీ జరిమానాతో సరిపెడుతుందని సీనియర్ అధ్యాపకులు చెబుతున్నారు.

తమిళనాడులో 36లో 34 కాలేజీలకు. దక్షిణ భారతదేశంలో వైద్యం, వైద్య విద్యలో ముందున్న తమిళనాడుకు కూడా ఎన్ఎంసీ షాక్ ఇచ్చింది.

# ఉరుముతున్న యుద్ధ భయం!

**అనంతపురం జిల్లా పల్లె వెలుగు** ఇప్పుడు దేశ ప్రజలు రెండు భిన్న భావోద్వేగాలకు గురవుతున్నారు. పహల్గామ్ దాడికి ప్రతిగా చేసిన 'ఆపరేషన్ సిందూర్'కి జయజయధ్వానాలు పలకడం ఒకటైతే, దేశంలో యుద్ధ మేఘాలు స ృష్టిస్తున్న భయాందోళన రెండోది. ముఖ్యంగా సరిహద్దు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడేం జరుగుతుందోనన్న భయాందోళనలు వెన్నాడుతున్నాయి. 'సిందూర్'కి ప్రతిగా ప్రత్యర్థి దేశం జనావాసాలపై దాడులు జరపటం దారుణం. వారి విచక్షణారహిత దాడికి కాశ్మీర్లోని కొండ ప్రాంతం పూంచ్ గ్రామం అతలాకుతలమైంది. ఆ ప్రాంతాన్ని కవర్ చేసిన ఓ అంతర్జాతీయ మీడియా ఆ ద ృశ్యాలను ప్రసారం చేస్తున్నప్పుడు ఓ మహిళ ఏడుస్తూ 'ఇది పెను విపత్తు' అని గట్టిగా అరవడం కనిపించింది. కుప్పకూలిన భవనాలు, పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడిన గోడలు, దుమ్ము ధూళితో రక్తంతో తడిసిన బట్టలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. 'నేను కూడబెట్టుకున్నదంతా నేలమట్టమైంది' అన్న రోదనలు అక్కడ వినిపిస్తున్నాయి. 'సిందూర్' జరిగిన గంటల వ్యవధిలోనే మే 7 బుధవారం అర్ధరాత్రి కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడి జరిగింది. ఉదయం 11:30 నిమిషాల వరకు బాంబుల మోత మోగింది. ఈ ఘటనలో 11 మంది అమాయక కాశ్మీరీ పౌరులు మరణించారు. వారిలో పిల్లలు కూడా ఉన్నారు. 40 మందికి పైగా పౌరులు గాయపడ్డారు. ఈ దాడి గురించి పూంచ్ గ్రామ వాసి రమీజ్ చౌదరి ఇలా చెప్పారు. 'ఇప్పుడు జరిగిన దాడి 40 ఏళ్లల్లో మేము ఎప్పుడూ చూడలేదు' అని ఆయన చెబుతున్నప్పుడు భయంతో గొంతు వణికింది. యుద్ధం తాలూకు ఈ భయానక పరిణామాలు ముందుగా కాశ్మీర్లోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో కనిపించాయి. అక్కడ జరిగిన బాంబు దాడులను ప్రత్యక్ష సాక్షులు ఇలా వివరించారు. 'మొదట మేము ఆ శబ్దాలను ఉరుములు అనుకున్నాం. ఆకాశం గర్జించినట్లు మాకు వినపడింది' అని పూంచ్ లోని చందక్ గ్రామానికి చెందిన 22 ఏళ్ల అల్తాఫ్ ఆమీన్ చెప్పారు.

**మాకు యుద్ధం వద్దు..** భారత్-పాక్ సరిహద్దు ప్రాంతం ఎల్బీసీ నుండి పూంచ్ కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దాడి తరువాత అక్కడ రక్తం మడుగులో తడిసిన టీనేజ్ బాలుడి మ ృతదేహాన్ని వ్యాన్లో ఎక్కించడం వీడియోలో కనిపించింది. అతని ఒక చెయ్యి పూర్తిగా విరిగిపోయి ఉంది. అదే వీడియోలో విడివిడి భాగాలతో రక్తం ముద్దయిన ఓ బాలుడి శవం చూడడానికే భయంకరంగా ఉంది. బాంబు దాడిలో అతని తల పూర్తిగా ఛిద్రమైంది. ఈ పరిణామాలే ఆ ప్రజలను యుద్ధం నుండి దూరంగా ఉంచమని వేడుకుంటున్నాయి. 'మాకు బాంబు మోతలు కొత్తవి కాదు.. కానీ, 2003 కాల్పుల విరమణ తరువాత చోటుచేసుకున్న ఈ పరిణామాలు చాలా భయంకరంగా కనిపిస్తున్నాయి' అంటూ ఆ గ్రామస్తులు వేరే ప్రాంతాలకు గుంపులు గుంపులుగా తరలిపోతున్నారు.

**పూంచ్ జిల్లా నుండి** దాదాపు 260 కిలోమీటర్ల దూరంలో ఉత్తర కాశ్మీరంలో బారాముల్లా జిల్లా ఉంది. అక్కడి సరిహద్దు గ్రామం సలామాబాద్ ఉరి వాసులు ఈ దాడులతో భయాందోళనలకి గురై పిల్లాపాపలతో ఊరు వదిలి పోతున్నారు. పర్వత ప్రాంతమైన సలామాబాద్లో బాంబు దాడికి చాలా ఇళ్ల ఇంటి పైకప్పులు ఎగిరిపడ్డాయి. మంటలు ఎగిసిపడి చుట్టుపక్క గ్రామాలను కూడా శిథిలం చేశాయి. ఈ దాడితో తన ఇద్దరు కుమార్తెలతో ఊరి వదిలిపోతున్న అహ్మద్ ఇలా అన్నారు. 'మేము చాలా భయపడుతున్నాం. మేము చనిపోతామా? మాకు రక్షణ లేదా? ఎక్కడికి వెళ్లాలి. దిక్కుతోచడం లేదు' అని అతను రోదిస్తూ చెప్పాడు. 80 ఏళ్ల గులాం మహ్మద్ చోపాన్ మాట్లాడుతూ 'రాత్రి వేళ జరిగిన ఈ దాడికి తెల్లవారే సరికి ఊరు ఖాళీ అయిపోయింది. ఇప్పుడు నేను కూడా ఈ వయసులో ఇల్లు వదిలి పోవాల్సి వస్తోంది. ఇది నాకు చాలా బాధకరమైన సందర్భం. కానీ వేరే మార్గం లేదు' అని ఆ వ ృద్ధుడు వాపోయాడు. కుంకుమ పువ్వు ఎక్కువగా పండే ఈ కొండ ప్రాంతం బుధవారం అర్ధరాత్రి బాంబు మోతలతో దద్దరిల్లింది. నిద్రలో ఉన్న గ్రామస్తులు పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో భయభయంగా మేల్కొన్నారు. రాత్రికి రాత్రే ఊరు దాటి పారిపోయారు' అని ఉరి వాసి మహ్మద్ చెప్పారు. ఉరి గ్రామ నివాసి ఫరూఖ్ అహ్మద్ యుద్ధం గురించి ఇలా అన్నారు. 'యుద్ధాన్ని ఎప్పుడూ ఆహ్వానించకూడదు. ఎందుకంటే బాంబులు మీ గుర్తింపుని అడగవు. అవి అందరినీ నాశనం చేస్తాయి. యుద్ధానికి పిలుపునిచ్చే వారికి అర్ధరాత్రి నిద్రపోతున్న మీ పిల్లల పై బాంబులు పడినప్పుడు ఎలా ఉంటుందో తెలియదు' అంటూ కన్నీళ్ల పర్యంతమయ్యాడు.



## తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరుపేదల నిరసన సెగ





### నిరుపేదలపై తహసీల్దార్ త్రిభువన్ రెడ్డి దౌర్జన్యం అరికట్టాలి: సిపిఐ

**బద్వేల్ మే 14 పల్లె వెలుగు :** గోపవరం మండలం పి పి కుంట వద్ద గత రెండు సంవత్సరాలుగా నీడ గూడు లేని నిరుపేద ప్రజలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ స్వార్థాలకు అనుకూలంగా గోపవరం మండల తహసీల్దార్ త్రిభువన్ రెడ్డి వత్తాసు పలుకుతూ.. నిరుపేద ప్రజల పట్ల విచక్షణారహితంగా ప్రవర్తించడం సబబు కాదని గురువారం నాడు గోపవరం తహసీల్దార్ త్రిభువన్ రెడ్డి కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిరుపేదలు నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమం కు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి విరశేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువు మాట్లాడుతూ అభం శుభం ఎరగని నిరుపేదలపై స్థానిక తహసీల్దార్ దురుసుగా ప్రవర్తించడం సిగ్గుచేటు అని..నిరుపేద మహిళల పై చేయి చేసుకోవడం.. పేదలపై దౌర్జన్యంకు పాల్పడిన గోపవరం తహసీల్దార్త్రిభువన్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలని రాజకీయ ఖద్దర్ చొక్కా నాయకుల అడుగులకు మడుగులు ఎత్తుతున్నారని గత రెండు సంవత్సరాలనుండి పీపీ కుంట వద్ద నివాసం ఉంటున్న పేదల జోలికి రాకుండా ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని.. హైకోర్టు ఉత్తర్వులను సైతం లెక్కజేయకుండా చట్టావ్యతిరేకంగా వ్యవహరించడం చేసిన గోపవరం తహసీల్దార్ ని విధులనుండి తొలిగించేంతవరకు తమ నిరసన కొనసాగుంతని..నిరుపేదలకు న్యాయం చేయాలని నైతిక విలువలను కాపాడుకోవలసిన అధికారులే చట్ట వ్యతిరేకంగా నిరుపేదలపై తమ స్వార్థానికి వచ్చినట్లు పెత్తనం పులమాలనుకుంటే సిపిఐ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల యొక్క శ్రేయస్సును కోరుకోని వారికి అండ దండ ఉండి వారి కష్టాలను సమస్యలను పరిష్కరించవలసిన అధికారులే వారిపై విచక్షణ రహితంగా పలు అసభ్యకర పదజాలంతో దూషించడం ఎంతవరకు సబబు అని వాపోయారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి విరశేఖర్,పట్టణ కార్యదర్శి బాలు, పి.వి రమణ, ఓబులేసు మరియు పలువురు అఖిల పక్ష సంఘాల నాయకులు, నిరుపేద ప్రజలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం...

## పెద్ద సార్ సంతకం కోసం ప్రజలు విల.. విల...

**గుత్తి అనంతపురం జిల్లా మే 14పల్లె వెలుగు ప్రతినిధి** జనాలు పెద్ద సార్ సంతకం కోసం ఎదురు చూపులు... సార్ మాత్రం నార లోకేష్ 15 వ తేదీ రాక కోసం హెలిపాడ్ వద్ద బిజీ.... బిజీ... కనీసం జనాలు కూర్చుడానికి కుర్చీలు గాని బెంచీలు గాని లేకపోయా ఇక్కడ ఇక్కడ ప్రజాస్వామ్యమా లేకపోతే రాజరికమా జనాల కు అర్థం కావడం లేదు. అధికారులు ప్రజల లకు సేవకుల లేక రాజకీయ నాయకులకు తొత్తుల ఏదైనా రాజకీయ నాయకుడు వస్తే, చాలు ప్రజా సమస్యలు కుంటూ పడినట్లే, రాజకీయ నాయకుల రాక, జనాల చావుకు వచ్చింది. ఇది ప్రజారాజ్యం కాదు. రాజకీయ రాజ్యం అధికారులు ప్రజలకు, సేవకులు కాదు. రాజకీయ నాయకుల కు సేవకులు అధికారుల కు జవాబు దారితనం లేదు. అధికారుల మతి లేదు, జనాలకు గతి లేదు. ఏ ప్రభుత్వం వచ్చిన ఇంతేనేమో!




### ఆర్వోప్లాంట్ల పరిశీలన



**కొత్తపల్లె పల్లె వెలుగు** :మండలంలోని జే.వీ రాపురం, కొత్తపల్లిలోని ఆర్వో ప్లాంట్లను ఎంపీడీఓ మేరి బుధవారం ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ జుబేర్తో కలసి పరిశీలన చేశారు. వాటర్ ప్లాంట్లవద్ద పరిసరాలు, ట్యాంకుల నిర్వహణ, క్లోరినేషన్ సరైన పద్ధతిలో చేస్తున్నారాలేదా, ఫిల్టర్చేసేందుకు నీటిలో లిక్విడ్ తగిన మోతాదులో వేస్తున్నారా లేదని ఆరా తీశారు. అదే విధంగా ట్యాంకులను పరిశుభ్రపరుస్తున్నారాలేదా అని తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించి ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన నీటిని అందించాలని చెప్పారు. ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఇన్చార్జీ ఈఓఆర్డీ పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి చాందిని ఉన్నారు.

## బైరెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



**నంద్యాల ప్రతినిధి. మే 14. పల్లె వెలుగు :**నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం పరీఫ్ నగర్ కు చెందిన కాశపోగు లక్ష్మిదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 5 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి బుధవారం అందజేశారు. షరీఫ్ నగర్ లో ఇటీవల టీడీపీ నాయకుడు కాశపోగు సంజన్న దారుణ హత్యకు గురయ్యారు. దీంతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంజన్న హత్య సమాచారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ద ృష్టికి తెచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మ ృతుడు సంజన్న కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఈ చెక్కును మ ృతుడు సంజన్న భార్య, భాధితురాలు లక్ష్మిదేవికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తరుపున ఆమె తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రూ. 5 లక్షలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మ ృతుడు సంజన్న కుమారుడు కార్పొరేటర్ జయరాముడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శారీరక సౌష్టానికి వ్యాయామం అవసరం,



**మద్రిపాడు మే 14 పల్లె వెలుగు :** మానవుడు శారీరక రుగ్మతలకు గురికాకుండా ఉండుటకు వ్యాయామం చాలా అవసరమని మద్రిపాడు ఇంచార్జ్ గ్రంథ బాండాగారి సూచించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన తరగతుల 17వ రోజు బుధవారం నాడు హాజరైన విద్యార్థులకు నీతికథలు వినడం, చదవడంపై అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి తెలుగు పొడుపు కథలు గురించి వివరణాత్మకంగా నల్లబోర్డ్ పై వివరించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టడం జరిగింది.అనంతరం క్యారెమ్స్, స్నేక్ %ఁ% లాడర్ లాంటి ఇండోర్ గేమ్స్, వ్యాయామాలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది

## వీఐపీలకు గుడ్ న్యూస్..

### సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలకు ఓకే చెప్పిన టీటీడీ!



**తిరుమల తిరుపతి/ చీఫ్ బ్యూరో మే 14పల్లె వెలుగు** వేసవిలో కొండపై భక్తుల రద్దీ అంతకంతకు పెరుగు తుందని భావించిన టీటీడీ.. గత నెల 1 నుంచి సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. ఈ నేపథ్యంలో సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించింది. సర్వదర్శనం సమయాన్ని పెంచడంతోపాటు సామాన్య భక్తులకు శీఘ్రదర్శనం కల్పించాలన్న ఆలోచనతో సిఫారసు లేఖలను రద్దు చేస్తూ గతంలో నిర?యం తీసుకుంది. అయితే టీటీడీ వీఐపీ బ్రేక్ దర్శనాల సమయాన్ని కూడా మార్చింది. మే నెల 1 నుంచి జూలై 15 వరకు అంటే దాదాపు రెండున్నర నెలల పాటు పరిశీలనా త్మకంగా అమలు చేయాలనుకుంది. వీఐపీలను కట్టడి చేసి ఎక్కువ సమయం సామాన్య భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నం చేసింది. కానీ ఇప్పుడు సిఫారసు లేఖలపై తీసుకున్న నిర?యాన్ని టీటీడీ వెనక్కి తీసుకుంది. వీఐపీ బ్రేక్ దర్శనాలను మళ్లీ పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది.

**యథావిధిగానే బ్రేక్ దర్శన సమయాలు..** మే1 నుంచి విఐపి బ్రేక్ దర్శన సమయాల్లో మార్పులు తీసుకొచ్చిన టిటిడి సిఫారసు లేఖలపై తీసుకున్న నిర?యాన్ని మాత్రమే వెనక్కి తీసుకుంది. బ్రేక్ దర్శన సమయాల్లో తీసుకున్న మార్పులు మాత్రం యథావిధిగానే కొనసాగుతాయని స్పష్టం చేసింది. గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేక సేవ కారణంగా బ్రేక్ దర్శనాల సమయం యథాతథం కొనసాగుతుండగా మిగతా రోజుల్లో ఉదయం 5:45 నుంచి 11 గంటల దాకా పరిశీలనాత్మకంగా టీటీడీ అమలు చేస్తోంది. ప్రోటోకాల్, రెఫరల్, జనరల్ బ్రేక్, శ్రీవాణీ, టిటిడి ఉద్యోగులకు ప్రత్యేకంగా సమయం కేటాయించింది. ఉదయం 5:45 గంటలకు ప్రోటోకాల్, 6:30 గంటలకు రెఫరల్, 6:45 గంటలకు జనరల్ బ్రేక్ దర్శనం కల్పించనుంది. ఇక ఉదయం 10:15 గంటలకు శ్రీవాణి, 10:30 డోనర్స్, 11 గంటలకు టిటిడి ఉద్యోగులకు శ్రీవారి బ్రేక్ దర్శన సమయం కేటాయించింది టిటిడి.

## ఏసీబీకి చిక్కిన వీఆర్వో



**విజయనగరం, చీఫ్ బ్యూరో మే 14 పల్లె వెలుగు** విజయనగరం జిల్లా జామి మండలం అలమండ వీఆర్వో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అలమండకు చెందిన మిడతాడ సూరీడమ్మ జామి తాసిల్దార్ కార్యాలయంలో తన భూమిని ఆన్ లైన్ లో మ్యుటేషన్ చేయుటకు దరఖాస్తు చేసుకుంది. దీంతో వీఆర్వో ఆర్నేపల్లి వేణు వారి నుండి రూ.15 వేలు లంచం డిమాండ్ చేయడంతో వారు ఏసీబీని ఆశ్రయించారు.మంగళవారం రాత్రి వీఆర్వో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు అధికారులు బుధవారం తెలిపారు.

# మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగి ప్రమాదాల బారి నుండి బయటపడవచ్చు







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంచీఫ్ బ్యూరో: మే 14, పల్లె వెలుగు** మాక్ డ్రిల్ అవగాహనతో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంతోపాటు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి ఉపయోగంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఏ విధంగా స్పందించాలి, ఏ విధంగా తమను తాము రక్షించుకోవాలి, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పరిసర ప్రాంత ప్రజలను ఏ విధంగా అప్రమత్తం చేయాలి అనే అంశాలపై రాష్ట్ర విపత్తుల సహాయబలం ( ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్), అగ్నిమాపక, పోలీస్, రెవిన్యూ, వైద్య శాఖలు సంయుక్తంగా బుధవారం భీమవరం కొత్త బస్టాండ్ ఆవరణలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సమక్షంలో మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రక ృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు, తుపాను, వరదల సమయంలో ప్రజలు ఏవిధంగా స్పందించాలి, ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే వివిధ అంశాలపై అవగాహన కలిగించేందుకు మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా బాంబు బ్లాస్ట్, అగ్ని ప్రమాదం, గ్యాస్ లీకేజ్, భవనాలు కూలిన సందరరేలో ఏ విధంగా సురక్షితంగా బయటపడాలో ఏ ఏ శాఖలు ఏ విధంగా సేవలు అందిస్తాయో ఉదాహరణలు చూపిస్తూ చక్కగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం భవిష్యత్తులో ఇటువంటి మాక్ డ్రిల్ కార్యక్రమాలు మరిన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్స్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలు తమను తాము రక్షించుకోవడంతోపాటు ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఈ సందరరేగా ఎల్పిజి గ్యాస్ సిలిండర్ నుండి గ్యాస్ లీకేజీని సిఓ2 ద్వారా, మన దగ్గర ఉన్న బకెట్ తో ఏ విధంగా మంటలను కట్టడి చేయవచ్చో జిల్లా కలెక్టర్ స్వయంగా చేసి చూపించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అనుకోని సంఘటనలు జరిగినప్పుడు అప్పటికప్పుడు ఏ విధంగా స్పందించాలో తెలియదని, దానివల్ల అనేక అనర్థాలు జరుగుతాయని, ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగి ప్రమాదాల బారి నుండి బయటపడవచ్చు అన్నారు. ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్, రెవిన్యూ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖలు సమన్వయంతో మాక్ డ్రిల్ చక్కగా నిర్వహించారు అన్నారు. తొలుత ఏపీఎస్డిఆర్ఎఫ్, రెవిన్యూ, అగ్నిమాపక, విద్యుత్ శాఖలు వాస్తవంగా ప్రమాదాల సమయంలో ఏ విధంగా స్పందిస్తాయో పలు అంశాలను కళ్ళ కట్టినట్లు చేసి ప్రదర్శ ద్వారా అవగాహన కల్పించారు. ప్రదర్శన వాస్తవ సంఘటనలను ప్రతిబింబించేలా ఉండటంతో బస్టాండ్ కు వచ్చి, పోయే ప్రయాణికులలో ఏం జరిగిందో అనే ఆందోళన కనిపించింది. మాక్ డ్రిల్ ప్రదర్శన ఆధ్యాంతం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు ప్రతి అంశాన్ని క్షుణ?ంగా ప్రజలకు వివరించారు. గ్యాస్ బండ పేలడం అనేది చాలా అరుదుగా జరుగుతుందని, 500 సెల్సియస్ ఉషో?గ్రతకు పీడనం పెరిగినప్పుడు మాత్రమే గ్యాస్ బండ పేలుతుందని, సాధారణ ఉషో?గ్రతలకు ఏ విధమైన ప్రమాదం ఏర్పడదన్నారు. గ్యాస్ లీకేజీ సందరరేలో ఏర్పడిన మంటను అదుపు చేయడం చాలా సులభమని సాధ్యమైనంత వరకు బండ వద్ద బర్నర్ను ఆఫ్ చేస్తే సరిపోతుందని, లేనిపక్షంలో బండ సైజు ఉన్న బొకేట్ను బోర్లించి మూసినా, గోనే సంచెను గాని, మందపాటి వస్త్రాన్ని గాని తడిపి బండ చుట్టూ మూసివేస్తే మంటను అదుపు చేయడం సులువు అన్నారు. మాక్ డ్రిల్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్, ఎం.నాగేంద్రరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎ. శ్రీనివాసరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్ వి ఆర్ వర ప్రసాద్, డి.ఎస్.పి ఎం.మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఆర్ఎస్ఐ రఘు, ఎస్ డి ఆర్ ఎఫ్ బ ృందం కాకినాడ, రెవిన్యూ, విద్యుత్తు, మెడికల్, పోలీస్, అగ్నిమాపక శాఖ మున్సిపల్, ఏపీఎస్ఆర్టీసీ, తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.






# బుడమేరు సమగ్రాభివ ృద్ధికి పరిపూర్ణంగా నిధులు కేటాయించాలి.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు క ృష్ణప్రసాదు

**ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,చీఫ్ బ్యూరో పల్లె వెలుగు** బుడమేరు అభివ ృద్ధితో పాటు, గత ఏడాది ఆకస్మిక వరదల వల్ల మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న వాగులు, చెరువులు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువల అభివ ృద్ధికి కూడా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడును కలిసి విజ్ఞప్తి చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది సంభవించిన వరదల భీభత్సానికి మైలవరం నియోజకవర్గం పూర్తిగా దెబ్బతిందన్నారు. అప్పట్లో ఆగస్ట్, సెప్టెంబర్ మాసాల్లో 35 సెంటిమీటర్ల వర్షపాతం కురిసిందన్నారు. దీనివల్ల కోతులవాగు, పులివాగు, ఒకసారిగా వరద బీభత్సంతో పొంగి పొర్లాయన్నారు. పేర్కొన్నారు. ఈ వాగులు అన్ని బుడమేరులో కలుస్తాయన్నారు. వీటితోపాటు 50కి పైగా చెరువుల కట్టలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువలు, వాగులు, వంకలు కూడా చాలాచోట్ల గండ్లు పడి తెగిపోయాయని పేర్కొన్నారు. బుడమేరు 70 శాతంకు పైగా మైలవరం నియోజకవర్గంలో ఉందన్నారు. దీనికి అనుబంధంగా ఉన్న కోతుల వాగు, పులివాగులు కూడా ఇక్కడే ఉన్నాయన్నారు. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వచ్చిన ఆకస్మిక వరదల వల్ల గ్రామాలకు రక్షణగా ఏర్పాటు చేసిన కరకట్టలు, పొలాలకు రక్షణగా ఏర్పాటు చేసిన కట్టలు కూడా పూర్తిగాకొట్టుకు పోయాయన్నారు. ఈ వాగులు పొంగిన కారణంగా నియోజ కవర్గ వ్యాప్తంగా 50కి పైగా చెరువులు పూర్తిగా తెగిపోయాయన్నారు. వీటన్నింటిని మరమ్మతులు, ఇంకా వాగులు, చెరువులు, సాగర్ కాల్వల అభివ ృద్ధికి కూడా అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. గతంలో అప్పటికప్పుడు యుద్ధప్రాతిపదికన తాత్కాలి కంగా గండ్లు పూడ్చగా, ఆయా చేసిన పనులకు దానికి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. బుడమేరును, దానికి అనుబంధంగా ఉన్న కాల్వలను, వాగులను, చెరువులను శాశ్వతంగా అభివ ృద్ధి చేయాలన్నారు. మైలవరం నియోజక వర్గంలో సాగునీటి పారుదల వ్యవస్థ సమగ్రాభివ ృద్ధికి పరిపూర?ంగా నిధులు కేటాయించి, భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ పనులను పూర్తి చేయాలని సీఎం చంద్రబాబుకు వివరించినట్లు శాసనసభ్యులు క ృష?ప్రసాదు వెల్లడించారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# జిల్లా స్థాయి చదరంగం పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

**-రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు: మన్విత్ నాయక్, శివ కార్తికేయ, రిషిత బాయ్, సాయి తేజస్**

**-నిరంతర సాధన విజేతలుగా నిలుపుతుంది: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల ప్రతినిధి. మే 14 .పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో సంజీవ నగర్ లో ఉన్న రామక ృష్ణ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 11 సంవత్సరాల లోపు బాల బాలికలుకు జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేయడం జరిగింది.నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రామక ృష్ణ , జిల్లా క్రీడా ప్రాదేశిక అధికారి నరసింహారాజు అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందరరేగా జిల్లా క్రీడా అధికారి నరసింహ రాజు మాట్లాడుతూ గెలిచిన వారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవడానికి, విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి క్రీడా స్ఫూర్తితో క ృషి చేయాలని కోరారు. డాక్టర్ రామక ృష్ణ మాట్లాడుతూ కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన చేయడం ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.అంకితభావం, క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో రామక ృష? విద్యాలయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మునిశేఖర్, జిల్లా క్రీడాభారతి కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ ,జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:11 సంవత్సరాల లోపు ఓపెన్ విభాగంలో మొదటి స్థానం మన్విత్ నాయక్ ,రెండవ స్థానం శివ కార్తికేయ సాధించగా,బాలికల విభాగంలో మొదటి స్థానం రిషిత బాయి,రెండవ స్థానం సాయి తేజస్ విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు

ఈ నెల 24 ,25 వ తేదీలలో నరసరావుపేటలో జరగబోవు రాష్ట్రస్థాయి 11 సంవత్సరాల లోపు ఓపెన్ మరియు బాలికల చెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారు.




# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో సర్జరీ సేవల ప్రారంభం

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,





**కర్నూలు పల్లె వెలుగు .** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో సర్జరీ సేవలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. తద్వారా రాష్ట్రంలో అధునాతమైన క్యాన్సర్ చికిత్స కర్నూలు లో అందబోతుందన్నారు.ఇప్పటికే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు%ా% సర్జికల్ ఆంకాలజీ, జనరల్ ఆంకాలజీ లలో సర్జరీలను వైద్యులు చేయనున్నట్లు తెలిపారు.అత్యాధునిక పద్ధతిలో వైద్యులు అనేక సర్జరీలు చేశారన్నారు..వార్డులను పరిశీలించి వైద్యులు అందిస్తున్న సేవలపట్ల చాలా సంత ృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే గర్వించదగ్గ కర్నూలు ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్టపరిచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా.ప్రకాష్, సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటేశ్వరరావు, అనస్థీషియా హెచ్వోడి, డా.విశాల, అనస్థీషియా ప్రొఫెసర్, డా.రామ్ శివ నాయక్, సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.కిరణ్ కుమార్, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అనస్థీషియా అసోసియేట్ ప్రొఫెసర్, డా.భారతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కాంచన, పాల్గొన్నారు.

# ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**కల్లూరు పల్లె వెలుగు** ...ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దటేకూరు సచివాలయంలో జరుగు చున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని సంచార చికిత్స కార్యక్రమ అధికారి డాక్టర్.రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు,అనంతరం గరిసేులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లాలో సచివాలయాల్లో.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి బి )మిజిల్స్,రుబెల్లా,పిసివి,రోటా వైరస్ ,పిసివి,ఐపివి, డిపిటి,టిడి పలు రకాల టీకాలు ఉచితంగా లభిస్తాయని తెలిపారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 16 సంవత్సరముల వయస్సు వచ్చే వరకు వయస్సుకు తగ్గట్టుగా వ్యాధినిరోధక టీకాలు ఇప్పించడం ద్వారా పిల్లలు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్. క ృష? బాయి,క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు మద్దమ్మ ,సచివాలయ కార్యకర్త సువర? ,ఆశా కార్యకర్త మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై కళాజాతా బ ృందాల ద్వారా అవగాహన డా. భాస్కర్



**కర్నూలు పల్లె వెలుగు ..** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కొరకు కళాజాతా బ ృందాల ద్వారా కర్నూలు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. భాస్కర్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభిస్తూ, జిల్లాలో ఎంపిక చేసిన హెచ్.ఐ.వి. ప్రభావిత ప్రాంతాలలో 20 చోట్ల ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా కార్యక్రమాల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కళాజాతా బ ృందాల కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న సిబ్బంది, ఎన్జీవో లు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డిఆర్డిఏ, డ్రామా, ఐసిడిఎస్ వంటి శాఖలతో సమన్వయం చేసుకొని, ఎక్కువ మంది కళాజాతా కార్యక్రమాలలో పాల్గొని అవగాహన కార్యక్రమాలు ఎక్కువ మందికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డెమో శ్రీనివాసులు, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, మలేరియా విభాగపు అధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, నేస్తం పాజిటివ్ నెట్వర్క్ అధ్యక్షురాలు సుధారాణి, నాగరాజు, లింకు వర్కర్ స్కీమ్ డిఆర్పి నాగరాజు, , వి ఎం ఎం సంస్థల ప్రాజెక్టు మేనేజర్లు మునీర్, విజయ వారి సిబ్బంది, వాలంటరీ హెల్త్ సర్వీసెస్ (విహెచ్ఎస్) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన మిత్ర' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు




**కర్నూలు పల్లె వెలుగు ...** రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో అందిస్తున్న ఈ-సేవలను నగర పౌరులు సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక మేనేజర్ యన్.చిన్నరాముడు సూచించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి 'మన మిత్ర' బ్యానర్ బోర్డులను మేనేజర్ అందించారు. సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు అత్యంత సులువుగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో వాట్సప్ గవర్నెనెన్స్ తీసుకొచ్చిందన్నారు. వాట్సాప్‌లో 9552300009 నెంబర్ ద్వారా వివిధ రకాల ధ ృవీకరణ పత్రాలు, పన్ను చెల్లింపులు తదితర సేవలను ప్రతి పౌరుడు తన మొబైల్‌లోనే పొందవచ్చని తెలిపారు. దీనిని విస ృత ప్రచారం కల్పించేందుకు ప్రతి సచివాలయం వద్ద బ్యానర్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజర్ వెల్లడించారు.

# నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షకులు ఐక్యమై పోరాటాలు ఉద్ధృతం చేయాలి

**నంద్యాల (ప్రతినిధి. మే 14 . పల్లె వెలుగు ):**రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో 1945 మే 9వ తేదీన జర్మనీ లోని రష్యా సోవియట్ యూనియన్ పై దండయాత్రకు సిద్ధపడటం రష్యాలోని రెండు లక్షల అరవై మంది సైన్యం తిరుగుబాటు చేసి హిట్లర్ ఆత్మహత్యకు పాల్పడే విధంగా విరోచితమైన పోరాటం చేసి పాసిస్టూ విధానాన్ని అంతం చేయడం జరిగి నేటి 80 సంవత్సరాలు కావస్తున్న సందర‌రేగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల గాంధీ చౌక్ హమాలీ యూనియన్ కార్యాలయంలో "పాసీజం పై విధానంపై విజయం" అనే అంశం పై జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి గారు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు పాల్గొనగా, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తోట. మద్దులు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్య లు పుల్లా. నరసింహులు, పి వెంకట లింగం లతో జైలాన్, సుబ్బారావు, గోపాల్ తో పాటు పార్టీ కార్యకర్తలు 100 మందికి పైగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటలీ ముసోలిని, జర్మనీ హిట్లర్ పాసీజం విధానాన్ని అనుసరించి ప్రపంచమంతా తమ కాళ్ళ కింద ఉండాలి, చెప్పిందే చేయాలి అనే విధానాన్ని అనుసరించి అందులో భాగంగా రష్యాలోని సోనియట్ యూనియన్ పై దండయాత్రకు హిట్లర్ బయల్దేరి రష్యా సోవియట్ యూనియన్ రెండు లక్షల అరవై వేల మంది ఎర్రసైన్యానికి తలవంచి ఘోర పరాజయాన్ని ఒప్పుకోలేక ఆత్మహత్య చేసుకుని చనిపోవడం ఆ తర్వాత జర్మనీ ని కూడా రష్యా ఆక్రమించుకుని ఎర్రజెండా రెపరెపలాడించడం స్టాలిన్ నాయకత్వంలోని సోవియట్ యూనియన్ విజయం సాధించి మే 1945 ప్రపంచానికి సోషలిజమే ప్రత్యామ్నాయం చూపించడం జరిగిందని, కార్మికులు అంతిమంగా విజయం సాధిస్తారని నిరూపితం అయిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న బిజెపి ప్రభుత్వం అదే ధోరణి వ్యవహరిస్తుందని కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు ఎలాంటి హక్కులు లేకుండా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా ఉండాల్సిందే అంటూ, కార్మికులు యూనియన్ టెక్నీ హక్కును లేకుండా మౌలిక వసతులు కల్పించాలని కనీస వేతనాలు చెల్లించాలని అడగకుండా చేయడం లాంటి విధానాలను అనుసరిస్తూ కార్మికులకు ఉన్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా కుదింపు చేయడం జరిగిందని, అదేవిధంగా రైతాంగానికి నష్టం కలిగించేలా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని, విద్యుత్ సంస్కరణ లను ప్రైవేటుపరం చేయబోము అన్న రైతుల పండించిన పంటల గిట్టుబాటు ధరలను కల్పిస్తామని రాతపూర్వక హామీ ఇచ్చిన ప్రధాని మోడీ హామీలను విస్మరించడం జరిగిందని, ఉపాధి హామీ పనులు వ్యవసాయ కార్మికులకు రోజువారి కూలీ 600 రూపాయలు ఇస్తూ 200 రోజులు పని దినాలు కల్పించాలని దేశవ్యాప్తంగా కార్మికులంతా సార్వత్రిక సమ్మె చేయడం జరుగుతుందని, వ్యవసాయ కార్మికులు రైతులు గ్రామీణ తలలో అర్థాలను చేపట్టడం జరుగుతుందని అంతేకాకుండా దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెట్రేగిపోతున్న ధరల నియంత్రణ చేపట్టడం లేదని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అంబానీ ఆదానీలకు సేవ చేస్తున్న మోడీ దుర్మార్గమైనటువంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ప్రజలు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె గ్రామీణ ప్రాంతా అర్థాలను జయప్రదం చేయాలని ప్రజలంతా సంఘీభావం తెలిపి పాల్గొనాలని కోరారు. అదేవిధంగా



ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, అలా కాకుండా మతాల మధ్యన చిచ్చు పెడుతూ ఉద్రిక్తలను ప్రేరేపించే విధంగా ప్రచారాలు జరగడం, దానిని ఖండిస్తూ భారతీయులమంతా ఒకటే అనే నినాదాన్ని చాటి చెప్పిన పహల్గాం ఉగ్రవాద దాడిలో కుటుంబ సభ్యులందరి మాటలను పరిగణలోకి తీసుకొని ఉగ్రవాదులను అంతం చేయాలని చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో బిజెపి ప్రభుత్వం ఘోరంగా ఫెయిల్ అయిందని అన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ లు నయా పాసిస్టు విధానాలను అనుసరిస్తూ ప్రజలందరినీ ఇబ్బందుల గురి చేసే విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు చేసే పోరాటాలకు ప్రజలు సంఘీభావం తెలిపి పోరాటాలలో పాల్గొని బిజెపి ఆర్ఎస్ఎస్ ల మతోన్మాద చర్యలను తిప్పి కొట్టి లౌకికవాదం బలాన్ని పెంచేలా పోరాటాలను విజయవంతం కావాలని, జర్మనీ లోని హిట్లర్ పాసిజంపై రష్యా సోవియట్ యూనియన్ స్టాలిన్ నాయకత్వంలో సాధించిన విజయం సూర్తితో పోరాటాలను ఉద్ృతం చేయాలని ప్రజలంతా సంఘీభావం తెలిపి బిజెపి విధానాలను మానుకోకపోతే హిట్లర్కు పట్టిన గతే బిజెపి ఆర్ఎస్ఎస్ లకు పంపిస్తామని సంకేతం పంపించాలని అన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వెలుగులు పంచిన శ్రీశైలం ప్రాజెక్టు భద్రతను కాపాడండి.



**-ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

**నంద్యాల (ప్రతినిధి. మే 14 . పల్లె వెలుగు ):**శ్రీశైలం ప్రాజెక్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి ఎంతో దోహదపడిందనీ, అత్యంత కీలకమైన ఈ శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదం అంచున వుండటానికి ఉభయ తెలుగు రాష్ట్రాల పాలకుల నిర్లక్ష్య వైఖరే కారణమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆరోపించారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 31 న సంగమేశ్వరంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో నిర్వహించే ప్రజా బహిరంగసభ విజయవంతానికై నంద్యాల జిల్లా మహానంది మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర‌రేగా దశరథరామిరాడ్డి మాట్లాడుతూ.. 2009 వ సంవత్సరంలో వచ్చిన భారీ వరదలకు శ్రీశైలం రిజర్వాయర్ ప్లంజ్ పూల్ దెబ్బతినిందని..రిజర్వాయర్ భద్రత కోసం తక్షణమే మరమ్మత్తులు చేపట్టి రిజర్వాయర్ ను కాపాడమని రాయలసీమ సాగునీటి సాధన సమితి గత పన్నెండు సంవత్సరాలుగా ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పాలకులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిని అవలంబించారని విమర్శించారు. 2014 సంవత్సరంలో తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటినుంచి అటు తెలంగాణా పాలకులు మిషన్ భగీరథ, కాళేశ్వరం ల మీద ద ృష్టి పెడితే ఇటు ఆంధ్రప్రదేశ్ పాలకులు పోలవరం మీద ద ృష్టి పెట్టారే గానీ సమైక్య ఆంధ్రప్రదేశ్ కు వెలుగులు పంచిన శ్రీశైలం ప్రాజెక్టు భద్రతను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్టు భద్రత, నిర్వహణ, మరమ్మత్తులపై ఎప్పటికప్పుడు నీటిరంగ నిపుణులు నివేదికలు ఇస్తున్నప్పటికీ అందుకు కార్యాచరణ చేపట్టి నిధులు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. పోలవరం ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అని గత ప్రభుత్వాలు, ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం మీదనే ద ృష్టి కేంద్రీకరించారు.. పోలవరం దయాఫ్రం వాల్ దెబ్బతినిందని అఘమేఘాల మీద విదేశీ నిపుణులతో పర్యవేక్షించి అందుకు తగ్గట్లుగా వేలాది కోట్ల రూపాయల నిధులను పోలవరం ప్రాజెక్టు కోసం కేటాయించారు.. ఇదే శ్రద్ధ, చిత్తశుద్ధి శ్రీశైలం ప్రాజెక్టుపై ఎందుకు చూపలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. శ్రీశైలం ప్రాజెక్టు భద్రతకోసం, పూడిక నివారణ కోసం ప్రాజెక్టు ఎగువన సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని గత తొమ్మిదేళ్ళ నుంచి సమితి ఆద్వర్యంలో అనేక ఉద్యమాలు చేస్తున్నా పాలకులలో చీమకుట్టినట్లుగానైనా స్పందన కనపరచడం లేదని ఘాటుగా విమర్శించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి గార్లు తక్షణమే శ్రీశైలం రిజర్వాయర్ భద్రత కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ప్రాజెక్టును కాపాడాలని బొజ్జా డిమాండ్ చేశారు. సిద్దేశ్వరం అలుగు కేవలం రాయలసీమకే కాదనీ ఈ అలుగు నిర్మాణం వలన శ్రీశైలం రిజర్వాయర్ లో పూడిక నివారించడం వలన ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకారణం..అంతేకాకుండా ఇటీవల విజయవాడను ముంచిన బుడమేరు వరదలలాంటివి కూడా నివారించవచ్చని పేర్కొన్నారు. కేవలం వేయి కోట్ల రూపాయలతో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయడం వలన 60 %ఎఝ% ల నీరు నిల్వ చేయవచ్చనీ ..దీని వలన రాయలసీమ ప్రాంతానికి త్రాగు, లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. దీనికోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక ఉద్యమాలను నిర్వహించిన నేపథ్యంలో తెలుగుదేశం, వైసిపి పార్టీలు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడుతామని ఎన్నికలలో ప్రజలను మభ్యపరచారే గానీ అధికారంలోకి వచ్చాక అలుగు నిర్మాణం పట్ల ఎటువంటి కార్యాచరణ చేపట్టకుండా ప్రజలను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు నూతనంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాక శ్రీశైలం సందర్శనకు వచ్చిన చంద్రబాబునాయుడు గారికి ప్రజలు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని కోరినప్పుడు అలుగు నిర్మాణంపై కమిటీ వేసి చర్యలు చేపడుతామని చెప్పారనీ..అయితే నెలలు గడుస్తున్నా ఆ ఊసే కనపడటం లేదని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ప్రజలే ఉద్యమం లోకి వచ్చి సిద్దేశ్వరం అలుగు నిర్మాణంతో పాటు మన సాగునీటి హక్కులను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 31 న సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజా బహిరంగసభను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సంఘటితంగా కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర‌రేగా మండల పరిధిలోని బొల్లవరం, తమ్మడపల్లి, బుక్కాపురం, తిమ్మాపురం,అబ్బిపురం,పుట్టుపల్లి, అల్లినగరం, శ్రీ నగరం, మహానంది తదితర గ్రామాలలో ప్రజా బహిరంగసభకు సంబంధించి కరపత్రాలను, స్టిక్కర్ లను ఇంటింటికీ పంచారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు కిట్లు పంపిణీ





**-మే 31వ తేది వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణ**
**-8-14 సం.ల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత శిక్షణ**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల (ప్రతినిధి. మే 14 . పల్లె వెలుగు ):**వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివ ృద్ధి శాఖ అధికారి ఎం.ఎన్.వి.రాజు, శిక్షకులు, క్యాంపు కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర‌రేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, శాప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రీడా శిక్షణ శిబిరాల ద్వారా 8 సం.ల నుండి 14 సం.ల చిన్నారులకు ఉచితంగా శిక్షణను ఇచ్చి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు గాను క్రీడా శిక్షణ శిబిరాలకు వాలీబాల్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్, బాల్ బ్యాట్మెంటన్, యోగ, టైక్వాండో, బాక్సింగ్, కబడి, కోకో, ఆర్చరీ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతి శిక్షణా శిబిరానికి 5 వేల విలువ గల క్రీడా కిట్లు, క్యాంపు ఇంఛార్జి కు గౌరవ వేతనం 1500ల రూపాయలు, క్యాంపు నిర్వహణ నిమిత్తం 500 రూపాయలు మొత్తంగా 50 క్రీడా శిక్షణ శిబిరాలకు రూ.3.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ శిక్షణా శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో శిక్షణ తీసుకోవాల్సిన ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు క్రీడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆ ప్రార్థన మందిరాల కూల్చివేతను నిలిపివేయండి..

## సీఎం చంద్రబాబు సంచలన ఆదేశాలు..



**అమరావతి/ చీఫ్ బ్యూరో మే14పల్లె వెలుగు** ఢిల్లీలోని ఏపీ భవన్ స్థలంలో ప్రార్థన మందిరాల కూల్చివేతను నిలిపివేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు, ప్రార్థనా మందిరం తొలగింపు ప్రతిపాదన అంశంపై అధికారులతో చర్చించిన సీఎం చంద్రబాబు.. ఆయా మతాలకు చెందిన వారి అభిప్రాయలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించారు. ప్రార్థన మందిరాల పట్ల సంయమనం పాటించాలన్న చంద్రబాబు.. ప్రజల మనోభావాలు దెబ్బతినే చర్యలుతీసుకోవద్దని సూచించారు. అయితే.. సీఎం చంద్రబాబు నాయుడు సూచనతో ఆక్రమణల తొలగింపు ఆగిపోయింది. రాష్ట్ర విభజనలో భాగంగా ఏపీ భవన్ స్థలాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పంచుకున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భవనం నిర్మించేందుకు అవసరమైన చర్యలను ఏపీ యంత్రాంగం చేపట్టింది. ఏపీ భవన్ ప్రాంగణంలో 0.37 ఎకరాల్లో పలు ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు తేల్చారు. అక్రమాల తొలగింపునకు గత నెల నుంచి తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు అదే ప్రాంతంలో ఉన్న రెండు ప్రార్థనా మందిరాలను కూడా తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రజల, మత సంస్థల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు అక్కడ స్థానికులు ఏర్పాటు చేసుకున్న దేవాలయం తొలగింపు విషయంలో అభ్యంతరాలపై అధికారులను సీఎం చంద్రబాబు వివరణ కోరారు. ప్రార్థనా మందిరాల తొలగింపు విషయంలో సంయమనం పాటించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి సూచనలతో సోమవారమే నిర్మాణాల తొలగింపు ప్రక్రియను నిలిపివేశామని అధికారులు చెప్పారు.

# జూలై 21 నుండి 23 వరకుబద్వేలు లో భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లాలిమహాసభలు

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రకటన .



**బద్వేల్ మే 14 పల్లె వెలుగు :** బద్వేల్ పట్టణం సి. కొత్తపల్లి.లోని నగర్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శాఖ ప్రధమ మహాసభ పొంగూరు నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హాజరై మాట్లాడుతూ రాజకీయ. సామాజిక. ఆర్థిక. అంశాలపై దేశ సమైక్యత. సమగ్రత కోసం విభజన హామీలు అమలు కోసం పెండింగ్ లో ఉన్న నీటి ప్రాజెక్టుల పూర్తి కోసం కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుటకు భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా 25వ మహాసభలు బద్వేల్ పట్టణం వేదిక కానుంది అని ఆయన ప్రకటించారు. ఈ దేశ స్వతంత్రం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో కుట్ర కేసులు నిర్బంధాలను నిషేధాలను ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్ర భాగాన సిపిఐ నిలిచిందని రైతు. కార్మిక. కర్షక. కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ భూమికోసం. భుక్తి కోసం. విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటాలలో రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగాన్ని నిలిచిందని ఆయన వెల్లడించారు. సభ అనంతరం మీడియాతో సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్. పట్టణ కార్యదర్శి పి. బాలు. డిహెచ్ పిఎస్ నాయకులు. పడిగే వెంకటరమణ. మునిరత్నం.. మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ. రామ సుబ్బారెడ్డి నవీన్ రాయల్ వెంకట నరసయ్య ఓబులపతి. భాష. రవి.మల్లికార్జున. శ్రావణి. భారతి. భాను. గోవిందమ్మ. కాలనీ వాసులు సానుభూతిపరులు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో జనసేన వర్గ పోరు

**ఆత్మకూరు మే 14పల్లె వెలుగు :** ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ వర్గం ఒకవైపు జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే మరోవైపు ఏపీ టిట్కో చైర్మన్ అజయ్ వేములపాటి మరో వర్గం ఆత్మకూరు జనసేన పార్టీలో యాక్టివ్ గా పని చేస్తున్నావు నీవు, మేము నీకంటే పార్టీలో ముందు వచ్చాము మా కంటే యాక్టివ్గా నువ్వు పనిచేస్తుంటే నీవల్ల నేను పార్టీలో వెనకబడి పోతున్నాను అని దువ్వూరు గ్రామ%శీ% లో దాడి భాను కిరణ్ అనే వ్యక్తి నెల్లూరు చిరంజీవి యువత అధ్యక్షుడు క ృషా?రెడ్డి సహాయముతో ఏఎస్ పేట జనసేన అక్బర్ బాషా వీళ్లు కొంతమంది రౌడీలను తీసుకువచ్చి సంగం మండలం తరుణ్వాయి గ్రామం లో నివాసం ఉంటున్న సంగం మండల జనసేన సీనియర్ నాయకులు ఆత్మకూరు జనసేన అధ్యక్షులు నలిశెట్టి శ్రీధర్ అనుచరుడు అయినటువంటి మావిళ్ల ఆనందరావు ఇంటి మీదకు రాత్రి 9:30 గంటలకు వెళ్లి ఆయనపై పిడుగులు గుద్ధి గాయపరిచారు. చుట్టుపక్కల వారు వచ్చి అడ్డం తీసి వాళ్లకు బుద్ధి చెప్పి పంపించేశారు. ఇటువంటి దుర్మార్గం ఏ పార్టీలో లేదు. జనసేన పార్టీలో ఎంత కష్టపడి పని చేసిన ఇటువంటి రౌడీ మూకల చేతులలో బలైపోతున్న జనసేన కార్యకర్తలు ఎందరో గ్రౌండ్ లెవెల్ లో ఇలా జరుగుతుంది అని ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిస్సహాయక స్థితిలో జనసేన కార్యకర్తలు. జనసేన పార్టీ విజయం సాధించక ముందు అజయ్ వేములపాటి అన్ని నియోజకవర్గ ఇన్చార్జిలతో చాలా సన్నితంగా వచ్చాడు. పార్టీ విజయం సాధించిన తర్వాత అజయ్ వేములపాటి ప్రవర్తన ఆలోచన పార్టీకి వ్యతిరేకంగా ఉంది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ నాగేంద్రబాబు మీరైనా నెల్లూరు జిల్లా జనసేన ని ద ృష్టిలో పెట్టుకుని పది సంవత్సరముల నుండి జనసేన పార్టీ కోసం రాత్రి పగలు తేడా లేకుండా కష్టబడిన జనసేన ఇన్చార్జిలు లో ఒకరిని నెల్లూరు జనసేన అధ్యక్షులుగా నియమించాలని మా యొక్క విన్నపం జై జనసేన....





# భూలోకంలో దేవుళ్ళ కళ్యాణం చూడడం పూర్వజన్మ సుకృతం.







## పంచ దేవతా దంపతుల ఆశీర్వాదాలు కలుగుతాయి. ధ్వజస్తంభ ప్రతిష్ఠ విగ్రహాల ప్రతిష్ట. కనులవిందు చేసిన స్వామి,అమ్మవార్ల కళ్యాణం.

నంద్యాల ప్రతినిధి. మే 14 . పల్లె వెలుగు ):దైవ లోకంలో దేవుళ్ళు చేసుకునే పెళ్ళిళ్ళు చేసే భాగ్యం మానవ మాత్రులకు ఉండదు.భూలోకంలో దేవాలయాల్లో,కళ్యాణ్ వేదికల్లో చేసే కల్యాణాలు చూడడం మహా భాగ్యం.నంద్యాల మండలం కొత్త పల్లె గ్రామంలో స్వామి,అమ్మవార్ల కళ్యాణం కనువిందు చేసింది.భూలోకంలో దేవుళ్ళ కళ్యాణం చూడడం పూర్వ జన్మ సుక ృతమే.కల్యాణాలు ఎక్కడ జరిగినా పంచ దేవతా దంపతుల ఆశీర్వాదాలు కలుగుతాయి పండితులు పేర్కొంటున్నారు.గత మూడు రోజులుగా కనీ,విని ఎరుగని రీతిలో కొత్త పల్లె లో ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి దంపతులు,కుటుంబసభ్యులు,గ్రామ ప్రజలు భక్తితో చేస్తున్న పూజలు అమోఘం.గ్రామ పొలిమేరలు దాటకుండా మూడు రోజులు నిష్టతో పూజలు నిర్వహించడం విశేషం.ప్రధానంగా కొత్త పల్లె గ్రామంలో పూర్వం నామాల చెన్నకేశవ ఆలయం ఉండేది.గ్రామ పెద్దల సహకారంతో గ్రామానికి వచ్చిన ప్రమోద చైతన్య స్వామి ఆశీస్సులతో అప్పట్లో దేవాలయం నిర్మాణం చేశారు.హైదరాబాద్ వాస్తవ్యులైన షణ్ముఖం దంపతులు సమర్పించిన శ్రీదేవి,భూదేవి,లక్ష్మి చెన్నకేశవ స్వామి విగ్రహాలను 28-01-1979 లో అత్యంత వైభవంగా ప్రతిష్ట చేశారు. కాల క్రమేణా దేవాలయం దెబ్బతిని,పెచ్చులు ఊడి పడుతుండడంతో దేవాలయాన్ని నిరో?ధరణ చేయాలని నిచ్చయించుకున్నారు.అప్పట్లో నెలరోజుల్లో దేవాలయం నిర్మించడం విశేషం.ఈ నేపథ్యంలోనే గత మూడు రోజులుగా కొత్త పల్లె లో అంగరంగా వైభవంగా గణపతి,లక్ష్మి,రుద్ర,సుదర్శన,ధన్వంతరి,దత్తాత్రేయ,కాలభైరవ హోమాలు నిర్వహించారు.దేవతా విగ్రహాలకు,ధ్వజస్తంభాలకు జలాధివాసాలు,అభిషేకాలు నిర్వహించారు.సుధీంద్ర ఆచార్యులు,ప్రసన్న కుమార్,సోమ శేఖర శర్మ బ ృందం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.బుధవారం ఉదయం కొత్త చెన్నకేశవ స్వామి ఆలయం మూడో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం రూపురేఖలు మార్చి ధ్వజస్తంభం ప్రతిష్ట చేశారు.ప్రతిష'కు ముందు వందలాది భక్తుల సమక్షంలో నవ ధాన్యాలు,నవ రత్నాలు,పంచ లోహాలు పూజా సామాగ్రి వేసి ధ్వజస్తంభ ప్రతిష' చేశారు.పాత చెన్నకేశవ స్వామి దేవాలయం ను జీరో?ద్ధరణ చేసి గరుత్మంతుని విగ్రహం ప్రతిష',ఆలయం పై భాగాన శిఖరం ప్రతిష' చేశారు.అహోబిలం మఠం ప్రధాన అర్చకులు రమేష్ స్వామి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు.సి గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరిరెడ్డి హోమంలో పాల్గొని పూజలు చేశారు.రామాలయం ఎదుట ధ్వజస్తంభం ప్రతిష్ట చేశారు.ప్రతిష' జరిగిన ఒక్క సెకండులో ఒక వ ృద్ధురాలికి దేవుడు ఒల్లులోకి రావడంతో ఒక్క నిమిషం అందరూ భక్తి పారవశ్యంతో జై శ్రీరామ్ అనే నినాదాలు చేశారు.భక్తులు ఆ వ ృద్ధురాలి వంటిపై నీళ్ళు పోవడంతో శాంతిస్తూ రామాజపం భక్తులు చేయడంతో అంతా మంచిగా జరిగింది,సాక్షాత్తు అయోధ్య శ్రీ రాముడే తనకు అంతా బాగా జరిగింది ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని చెప్పడం విశేషం.అనంతరం నూతన చెన్నకేశవ దేవాలయంలో మరకత లింగం,మీనాక్షి అమ్మవారు,మహా ధన్వంతర,కాలభైరవ,దక్షిణా మూర్తి,దత్తాత్రేయ,ఉషా ఛాయా సమేత సూర్య భగవాన్,నాగ ప్రతిష' నిర్వహించారు.దేవాలయం ఆవరణలో గోశాల నిర్వహించారు.హోమం,కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది.ఈ వేడుకలను శ్రీ శైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి,తెలుగుదేశం నాయకులు వాహిద్ హుస్సేన్,కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి,అజయ్ బాబు,టీడీపీ యువనాయకులు భగవాన్ చౌదరి,పెద్ద కొట్టాల శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామి పనుల లక్ష్యాల సాదనలో నిర్లక్ష్యాన్ని సహించను..



## లక్ష్యాల సాధనలో వెనుకబడితే చర్యలు తప్పవు.. ఉపాధి హామిలో ఉద్యాన పంటల పనులకు ప్రాధాన్యతనివ్వండి.. శ్రామికులకు కనీస వేతనం రూ.307 కల్పించాలి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

ఎన్టీఆర్ జిల్లాచీఫ్ బ్యూరో మే 14 పల్లె వెలుగు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా శ్రామికులకు 80 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రత్యేక ద ృష్టి పెట్టాలని లక్ష్య సాధనలో నిర్లక్ష్యాన్ని సహించనని, పనుల నిర్వహణలో వెనుకబడితే చర్యలు తప్పవని, శ్రామికులకు 307 రూపాయల కనీస వేతనం కల్పించి ఆర్థిక ఊతం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లాలో చేపడుతున్న పనుల ప్రగతి పై బుధవారం నీటి యాజమాన్య సంస్థ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, మండలాభివ ృద్ధి అధికారులు, పంచాయితీరాజ్ రూరల్ డవలప్‌మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వీడియోకాన్ఫరేన్స్ నిర్వహించారు. కాన్ఫరేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా శ్రామికులకు పని కల్పించి వారికి ఆర్థిక ఊతం ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చడంలో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదన్నారు. ఈ ఏడాది శ్రామికులకు 80 లక్షల పని దినాలను కల్పించాల్సిన లక్ష్యం కాగా ఇప్పటి వరకు కేవలం 13.40 లక్షల పని దినాలను మాత్రమే కల్పించడం పట్ల అసంత ృప్తిని వ్యక్తం చేస్తున్నాన్నారు. బుతుపవనాల ఆగమనం ప్రభావం వల్ల త్వరలో వర్షాలు పడతాయని వాతావారణ శాఖ సూచనల నేపధ్యంలో పనులను మరింత వేగవంతం చేసి లక్ష్య సాధన వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. జగ్గయ్యపేట, నందిగామ, చందర్లపాడు, రెడ్డిగూడెం విస్సన్నపేట, ఏ కొండూరు మండలాలలో లక్ష సాధన ఆశించిన స్థాయిలో లేదని ఆయా మండలాల అధికారులు మరింత ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామి ద్వారా మూడు వేల పంట కుంటలను నిర్మించాలనే లక్ష్యంగా నిర్ధేశించామని, ఇప్పటివరకు 572 కుంటలు పూర్తి చేయడం జరిగిందని, వివిధ దశలలో ఉన్న 2,012 పంట కుంటల నిర్మాణాలను రానున్న జూన్ నాటికి నూరు శాతం పంట కుంటల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామి పనులలో ఉద్యాన పంటల పనులకు ఆర్థిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉద్యాన పంటల సాగుకు కనీసం 20 ఎకరాలను గుర్తించి మల్లె, గులాబి పూల తోటలు, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, దానిమ్మ, నేరేడు, ఆపిలీబేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల తోటలను పండించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 4 వేల ఎకరాలలో ఉద్యాన పంటలను చేపట్టాలన్న లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1200 ఎకరాలు గుర్తించడం జరిగిందని మిగిలిన భూమిని గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలను చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలని ఉపాధి హామి పనుల ద్వారా ఉచితంగా రైతులు ఉద్యాన పంటల సాగును చేపట్టవచ్చునన్న సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని రైతులు ముందుకు వస్తే ఉపాధి హామి పనుల ద్వారా మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం నుండి మొక్కలు నాటి సంరక్షించేందుకు పని దినాలను కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన తోటలకు ఉపయోగపడేలా పంట కుంటలు నిర్మాణాలను చేపట్టాలని, తద్వారా మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సరాసరి 294 రూపాలయ మాత్రమే శ్రామికులకు లభిస్తుందని చేపట్టబోయే పనుల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన 307 రూపాయల దినసరి వేతనం తప్పనిసరిగా లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండు వేసవిని ద ృష్టిలో పెట్టుకుని వేకువజామునే పనులు మొదలు పెట్టి 10 గంటల సమయానికి పనులను నిలిపి వేయాలన్నారు. పనులు నిర్వహిస్తున్న ప్రదేశాలలో శ్రామికులకు నీడనిచ్చే షెడ్‌లను, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో కూడిన మెడికల్ కిట్లను ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎ. రాము, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి. బాలాజీ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి డియంఎఫ్ విజయకుమారి, మండలాభివ ృద్ధి అధికారులు, ఉపాధి హామి, ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలు రైతులు కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోండి

ఆత్మకూరు మే14 పల్లె వెలుగు , ఆత్మకూరుమండలంలోని కరివేన మరియు నల్ల కాలువ గ్రామలలో కౌలు రైతుల అవగాహన సదస్సుబుధవారంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామలలోని పొలము కౌలుకు చేసుకుంటున్న రైతులు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో భూ యజమానులకు మరియు కౌలు రైతులకు కౌలు కార్డుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కౌలు కార్డులు పొందడం ద్వారా సబ్సిడీపైత్తనాలు ,అన్నదాత సుఖీభవ ,పంట నమోదు, పంట బీమా, పంట నష్ట పరిహారం మరియు పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులు అవుతారని కావున గ్రామాలలోని కౌలు రైతులందరూ త్వరగా కౌలు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూఅధికారులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు లత్మ్య ,రాజశేఖర్, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు.

పల్లె వెలుగు వెలుగోడు :10 వ తరగతి, ఇంటర్ లో ప్రతిభ సాధించిన యాదవ విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని యాదవ సంఘం నాయకులు ఎస్ రఘు రాముడు యాదవ్ , నాగేశ్వరావు యాదవ్, శ్రీనివాసులు యాదవ్ లు తెలిపారు. కావున శ్రీశైలం నియోజకవర్గం లోని 5 మండలాల్లోని విద్యార్థులు (2024 - 25 ) 10 వతరగతి లో 450 మార్కుల పైన, ఇంటర్ లో 800 మార్కుల పైన సాధించిన వారు యాదవ సంఘం శ్రీశైలం నియోజకవర్గం మండల అధ్యక్షులకు మీ యొక్క మార్క్స్ మెమో ,ఆధార్ , క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీస్, నెంబర్ 20 వ తేది లోపు అందజేయాలని తెలియజేస్తున్నాం. వెలుగోడు మండల విద్యార్థులు రఘురాముడు యాదవ్ 6305724636 నాగేశ్వరరావు యాదవ్ 9885866816 , ఆత్మకూరు మండల విద్యార్థులు మన్నెం బాలస్వామి 73 0 6 9 9 9 0 0 1 , బండి ఆత్మకూరు విద్యార్థులు రమేష్ 99 63 77 55 46 , మహానంది మండల విద్యార్థులు విలేకరి బాలక ృష్ణ 8639967804 ఈ సెల్ నెంబర్లను సంప్రదించి వారి పూర్తి వివరాలను అందజేయాలని కోరడమైనది.



# కొళాయిలుకు మురుగు నీరు వస్తున్న పట్టించు కోని అధికారులు



బేతంచెర్ల మే 14 పల్లె వెలుగు ). బేతంచెర్ల పట్టణం లోని సంజీవనగర్ కాలనీలో కొళాయిలకు మురుగునీరువస్తున్నా,నగర పంచాయతీ అధికారులు. పట్టించుకోవడం లేదు.కాలనీ ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు. బేతంచెర్ల పట్టణంలోని సంజీనగర్ కాలనీల్లోని ట్రైలర్ ఆనంద్ ఇంటి సమీపాన 150 కుటుంబాలకు ఉన్న నగర పంచాయతీ కొళాయిలకు,నెల రోజులకు పైగా, మురుగునీరు వస్తున్న నగర పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు బుధవారం తెలిపారు. కాలనీలోని ప్రజలు మురుగునీరు తాగి,జబ్బుల బారిన పడ్డారని, కాలనీకి చెందిన ఎర్రగుంట్ల రాజు, నిరంజన్,కిరణ్ , రంగనాయకులు,నాగరాజు, రమేష్ ,వల్లంపాడు మధు, శ్రీనివాసులు, రమణ ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైన్ డ్రైనేజీ కాలువ కింద ఉండడంతో, మురుగునీరు అందులోకి వెళ్తుందని తెలిపారు. డ్రైనేజీ కాలువ దెబ్బతిని,మురుగునీరు అందులోకి వెళ్తుందని,పలుమార్లు నగర పంచాయతీ అధికారులకు తెలియ జేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మురుగునీరు తాగడం వల్ల కాలనీలోని చిన్నారులు, వ ృద్ధులు, పలువురు మహిళలు జబ్బుల బారిన పడి ఆసుపత్రుల పాలయ్యారన్నారు. ఇప్పటికైనా డ్రైనేజీ కాలువ దెబ్బతిన్నపైప్ లైన్ మరమ్మతు పనులు చేపట్టాలని,లేకపోతే నగర పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ



భీమవరం: చీఫ్ బ్యూరో మే 14పల్లె వెలుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రస్థాయి అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ అభినందనలు.. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మే 8న రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మానవతా సేవల్లో చూపిన విశేష కృషికి గుర్తింపుగా జిల్లా కలెక్టర్ నాగరాణి రెడ్ క్రాస్ రాష్ట్ర అవార్డు పొందటం పశ్చిమగోదావరి జిల్లా వాసులకు గర్వకారణం అన్నారు. వరదల సమయంలో కలెక్టర్ నాగరాణి స్వయంగా నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణ సహాయం అందించడంలో ఆమె తీసుకున్న చొరవ అభినందనీయం అన్నారు. ఈ అవార్డు ఆమె సేవాభావానికి, మానవతా కార్యక్రమాలపైన ఉన్న నిబద్ధతకు గుర్తింపుగా నిలుస్తోంది అన్నారు.

## కౌలు రైతులకు కౌలు దారు పత్రం ఉంటేనే ప్రభుత్వ పథకాలు



బేతంచెర్ల మే 14(పల్లె వెలుగు ). ఈ సీజన్ లో కౌలుకు పొలం తీసుకొని పొలం సాగు చేస్తున్న కౌలు రైతులు,కౌలు దారు పత్రాలు ఉంటేనే ఏపైనా ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని బేతంచెర్ల వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ బుధ వారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే,కౌలు రైతులు కచ్చితంగా కౌలు పత్రాలు పొందవలసివున్నారు. ఒక అన్నదాత సుఖీభవ నే కాకుండా, క్రాప్ ఇన్సూరెన్స్, పంట రుణాలు , పంట నష్ట పరిహారం , సున్నా వడ్డీ ,పంట ను మద్దతు ధరకు అమ్ముకోవడం వంటి తదితర ప్రభుత్వ పథకాలుకు కచ్చితంగా కౌలు దారు పత్రాలు పొందాలని తెలిపారు. కౌలు రైతులు కౌలు దారు పత్రాలు పొందాలంటే, వెంటనే సంబంధిత వీఆర్ఓని లేదా అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సంప్రదించాలని కౌలు రైతులకు తెలిపారు బుధవారం ఎంబాయి గ్రామం లోఎంపీఈఓ. స్వాతి,వీఆర్ఓతో కలిసి రైతులకు కౌలు పత్రాలపై అవగాహన కల్పించారు.

# ఏలూరులో ప్రత్యేక ఉద్యోగ మేళా..

ఏలూరు, చీఫ్ బ్యూరో మే,14: పల్లె వెలుగు ఏలూరు జిల్లాలోని ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, నేషనల్ కెరీర్ సర్వీస్ (%బీజూ%) సంయుక్త భాగస్వామ్యంతో 2025 మే 17వ తేదీ ఉదయం 10:30 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం, ఏలూరులో ప్రత్యేక ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సి. మధుభూషణ్ రావు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నదీప్ అగ్రో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ( పీ%ం%జీ డీలర్లు) మరియు ముత్తూట్ ఫైనాన్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. సున్నదీప్ అగ్రో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ %--% సున్నదీప్ సంస్థ ద్వారా ఏలూరు, భీమవరం, గుడివాడ, తణుకు, జంగారెడ్డిగూడెం, విజయవాడ మరియు గుంటూరు వంటి ప్రాంతాల్లో వివిధ ఉద్యోగాలు లభించనున్నాయని, అందులో కంప్యూటర్ ఆపరేటర్ (డిగ్రీ ం %మీా% ఆఫీస్), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (ఏదైనా డిగ్రీ), డెలివరీ బాయ్స్, మెర్చండైజర్లు మరియు హెల్పర్లు (%ూా%/ఇంటర్ అర్హతతో) వంటి పోస్టులు ఉన్నాయి. జీతం రూ.10,000 నుండి రూ.16,500 వరకు ఇన్సెంటివ్లతో లభించనుందన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ %--% ముత్తూట్ ఫైనాన్స్ సంస్థలో సేల్స్ మేనేజర్ ,బ్రాంచ్ ఇంటర్న్‌షిప్ ఎగ్జిక్యూటివ్ (2020-25 గ్రాడ్యుయేట్లు), కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (కేవలం మహిళలకే) వంటి అవకాశాలు ఉన్నాయన్నారు.

**అభ్యర్థులకు సూచనలు:** పాల్గొనదలచిన అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రెస్ కోడ్తో, రెజ్యూమ్ మరియు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ముందుగా లింక్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ గ్రూప్లో చేరవచ్చు లేదా కు మెయిల్ చేయవచ్చని, ఇతర సమాచారం కోసం 8886882032 నంబరును సంప్రదించవచ్చన్నారు.

## జేఎన్‌యూ కీలక నిర్ణయం... టర్కీ వర్సిటీతో ఒప్పందం నిలిపివేత

జాతీయ భద్రతా కారణాల ద ృష్ట్యా జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ) కీలక నిర?ణయం తీసుకుంది. టర్కీకి చెందిన ఇనోను విశ్వవిద్యాలయంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, ఈ వివాదంలో పాకిస్తాన్‌కు టర్కీ బాహాటంగా మద్దతు ఇస్తున్న నేపథ్యంలో జేఎన్‌యూ తీసుకున్న ఈ చర్య ప్రాధాన్యతను సంతరించుకుంది. జేఎన్‌యూ, టర్కీలోని ఇనోను విశ్వవిద్యాలయం మధ్య ఈ ఏడాది ఫిబ్రవరి 3వ తేదీన అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మూడేళ్ల పాటు, అంటే 2028 ఫిబ్రవరి 2 వరకు అమల్లో ఉండాల్సిందని జేఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ పేర్కొంది.


# వరుస చోరీలు ఆపై గంజాయి దందా

**నేరాల్లో ఆరితేరిన అక్బర్ భాష**
**జైలుకు వెళ్లడం రావడం మళ్లీ నేరాలు**
**శాంతి భద్రతలకు విఘాతముగా మారిన అక్బర్**
**ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలే**
**అక్బర్ బాషా పై పిడి యాక్ట్**
**భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు**
**చర్యలకు అభినందనలు**

విజయవాడ (భవానిపురం) -:చీఫ్ బ్యూరో మే 14 పల్లె వెలుగు తొలి నుంచి వివాదమే అన్నా తమ్ముడు ఒకరి తర్వాత ఒకళ్ళు, స్థానికులను ఆపై బంధువులను ఇక స్నేహితులని ఒక రనీ కాదు ఎవరి పైన అయినా సరే కొట్టడం తిట్టడం ఆ వ్యక్తులను దోచుకోవడం, అతని కన్ను పడి చే చాలు ఏదో విధంగా ఆ వస్తువుని మాయం చేయడం. ఇక తర్వాత అక్కడితో జల్సాలు ఆగలేదు ఇంకా జల్సా జీవితం గడపాలని భావించాడు, దొంగతనాలు చేయడం పలువురు వ్యక్తులను మోసం చేయడం మాయ చేయడం, మహిళలను బెదిరించడం లొంగకపోతే వారి సంగతి తెలుస్తారని చెప్పడం, షేక్ అక్బర్ బాషా భవానిపురం స్టేషన్ పరిధిలో నివసించే వ్యక్తి ఆగడాలకు అంతులేకుండా పోయింది, భవానిపురం సిఐ గా వచ్చిన ఉమామహేశ్వరరావు ఈ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు, ఎంతటి వ్యక్తులైనా సరే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ముందుగా ఒకసారి వార్నింగ్ ఇస్తారు, వార్నింగ్ సరిచేసుకొని వారు సక్రమమైన పద్ధతిలో వెళితే క్రమశిక్షణ చర్యలు ప్రకారం వారిపై నిఘా వేసి పోలీసులు ప్రజలకు ఎటువంటి భంగం కలిగించకుండా ఉండే రీతిలో చర్యలు చేపడుతూ వస్తున్నారు. చోరీలు బాగా ముదిరిపోయాడు భయమనేది అతనిలో కనిపించట్లేదు జైలుకు వెళ్తున్నాడు ఆపై బెయిల్ పై బయటకు వస్తున్నాడు, ఇదే అతనికి రొటీన్ గా మారిపోయింది. పోలీసులు ఇచ్చిన కౌన్సిలింగ్లో ముందస్తుగా అతని నేరాల చిట్టాను మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు అక్బర్ భాషలో ఏమాత్రం మార్పులు రాలేదు తాను తప్పు చేశానని భావన కనిపించడం లేదు, నేరాలు చేయడమే పనిగా పెట్టుకుని ప్రజాశాంతికి భంగం కలిగించే రీతిలో చేస్తున్న చర్యలపై భవానిపురం పోలీసులు ఉక్కు పాదం మోపారు, పిడి యాక్ట్ ను అమలు చేసి ఎంతటి వ్యక్తులైన ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని భవానిపురం సీఐ ఉమామహేశ్వరరావు హెచ్చరికలు జారీ చేశారు. భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు తీసుకున్న చర్యలను స్థానికులు భవానిపురం ప్రాంత వాసులు అభినందిస్తున్నారు.



# రీ సర్వే మే నెల ఆఖరికి పూర్తి చేయాలి



**జిల్లా జాయింట్ కలెక్టర్ కి రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం: చీఫ్ బ్యూరో మే 14, పల్లె వెలుగు జిల్లాలో ఫేజ్ -1 రీసర్వే మే నెలాఖరి నాటికి పూర్తిచేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు బుధవారం భీమవరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రీ సర్వే, పి జి ఆర్ ఎస్, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, తదితర అంశాలపై గూగుల్ మీ ద్వారా ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే అధికారులతో సమీక్షించారు. రి సర్వేపై సమీక్షిస్తూ జిల్లాలో ఫేజ్ -1 లో ఉన్న గ్రామాలలో రీసర్వే మే నెలాఖరి నాటికి పూర్తిచేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. అలానే ఫేజ్ 2 రిసర్వే పనులను వేగవంతం చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ దరఖాస్తులపై సమీక్షిస్తూ రెవిన్యూకు సంబంధించిన పిటిషన్లు పరిష్కరించే సమయంలో అవగాహనతో పరిశీలించి నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో ఏ ఐ టెక్నాలజీని ఉపయోగించడం జరుగు తుందని తద్వారా సమస్యలు నాణ్యతతో పరిష్కరించుకోవచ్చని అన్నారు. జిల్లాలో అందరికీ ఇళ్ళు పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు భూమిని కేటాయించేందుకు మార్గదర్శకాలతో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని అన్నారు. అర్హత గల లబ్ధిదారులు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ సర్వే అధికారి కె .శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెంట్ సి హెచ్ రవికుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# నగరమంతా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**వ్యర్ధాలను పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలి**
**మురుగు కాలువలపై శాశ్వత నిర్మాణాలు చేపట్టవద్దు**

కర్నూలు పల్లె వెలుగు ..నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని 52 వార్డుల్లో ప్రత్యేక సిబ్బందితో, జెసిబిలతో పూడికతీత పనులు చేపట్టామని, అలాగే హంద్రీ నదిలో పేర్కొన్న ముళ్లపొదల తొలగింపు పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయన్నారు. వెలువడిన వ్యర్థాలతో రాజ్ విహార్ ఎల్లమ్మ ఆలయం నుండి బుధవారపేట వరకు హంద్రీ తీరాన బండ్ రహదారి నిర్మాణానికి వినియోగిస్తున్నామని కమిషనర్ తెలిపారు. సుద్దవాగులో వ్యర్థాల తొలగింపు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని, తీసిన వ్యర్థాలను సుద్దవాగు నుండి తరలిస్తున్నామని అన్నారు.నగర ప్రజలు సైతం నగరపాలకకు సహకరించి తమ ఇళ్ళలో వెలువడే వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ ప్రజలను కోరారు. వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయరాదని, అలాగే వాటిపై శాశ్వత నిర్మాణాలు సైతం చేపట్టరాదని సూచించారు. తద్వారా పరిసర ప్రజలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. ఏవైనా పారిశుద్ధ్య సమస్యలుంటే నగరపాలక హెల్ప్ లైన్ నెంబర్ 7422992299 కు లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ సూచించారు.







# జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టెటివ్ కమిటీ సభ్యులుగా నాగేశ్వరావు, వెంకట రంగయ్యల నియామకం

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ధన్యవాదములు తెలిపిన సభ్యులు**

నంద్యాల ప్రతినిధి. మే 14 . పల్లె వెలుగు ):ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నమ్ముకున్న వారి వద్దకే పదవులు వస్తాయనే ఇక్కడి ప్రచారంను నిజం చేస్తూ బుధవారం భారత ప్రభుత్వం రైల్వే సికింద్రాబాద్ జోనల్ వినియోగదారుల కన్సటేటివ్ కమిటీ మెంబర్లు గా నందికొట్కూరుకు చెందిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి ముఖ్య అనుచరులు, మాజీ జడ్ పి టీ సి ఎ. నాగేశ్వరావు, నంద్యాల కు చెందిన ఎ. వెంకటరంగయ్యలను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను పరిగణలోకి తీసుకొని నాగేశ్వరావు, వెంకట రంగయ్య లను నియమిస్తూ కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.రైల్వే మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ, తేదీ: 14.05.2025 జనరల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ వారు జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ పునర్నిర్మాణం చేసింది.



వీరు రైల్వేతో అనుసంధానించబడిన లాభానికి సంబంధించిన ఎలాంటి అసైన్‌మెంట్‌ను కలిగి లేరని ప్రభావానికి డిక్లరేషన్ పొందవచ్చు అని, ఉదా. క్యాటరింగ్ మరియు వెండింగ్ కాంట్రాక్టర్లు, అవుట్ ఏజెన్సీ కాంట్రాక్టర్లు/రైల్ ట్రావెలర్స్ సర్వీస్ ఏజెంట్లు, హ్యాండ్లింగ్ కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ కాంట్రాక్టర్లు మరియు రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మొదలైనవి మరియు ఏ ఇతర రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీలో కూడా సభ్యులు కాదన్నారు మాకు జోనల్ రైల్వే వినియోగదారుల కన్సటేటీవ్ కమిటీ సభ్యులు గా నియమించేందుకు సహకరించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లకు నాగేశ్వరావు, వెంకటరంగయ్య లు ధన్యవాదములు తెలిపారు.



# అయిదుగురు బాలురు మృతిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి



అమరావతి చీఫ్ బ్యూరో మే 14 పల్లె వెలుగు ఈత కోసం చెరువులు దిగి అయిదుగురు బాలురు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత దిగ్రారేతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేశారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి సవిత వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో చెరువులో ఈతకు దిగి తరుణ్, చరణ్, పార్థు, హర్ష, దీక్షిత్, తరుణ్ యాదవ్ మృత్యువాతపడడంపై మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. సెలవులకు వచ్చిన బాలురు ఇలా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు మంత్రి సానుభూతి వ్యక్తంచేశారు. బాలుర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులు కావడంతో, విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పిల్లలను చెరువులు, నీటి గుంతలు, నదులు, ఇతర నీటి ప్రవాహాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని మంత్రి సవిత సూచించారు.

# మహానాడు’ కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

**ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి**
**భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పిఇ.జి అశోక్ కుమార్**




కడప చీప్ బ్యూరో మే 14: పల్లె వెలుగు ఈ నెల 27, 28, 29 తేదీలలో జరగనున్న ‘మహానాడు’ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కానారేన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ‘మహానాడు’ కు పలువురు వి.వి.ఐ.పి లు, వి.ఐ.పి లు, పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పోలీస్ అధికారులకు కేటాయించిన విధులను అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాలన్నారు. ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ కడప డి.ఎస్.పిజి.వెంకటేశ్వర్లు, ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు ప్రొద్దుటూరు డి.ఎస్.పి భావన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఆర్.పురుషోత్తం రాజు, జిల్లాలోని సి.ఐ లు పాల్గొన్నారు.



# రెండవ రోజు ఎస్టిమేట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ...



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 14 పల్లె వెలుగు విజయవాడ నగరంలో బుధవారం రాష్ట్రస్థాయి అంచనాల కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ వేగుల జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, అంచనాల కమిటీ సభ్యురాలు భూమా అఖిలప్రియ కూడా పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పలు ప్రణాళికలు, అంచనాలపై కీలక నిర?యాలు తీసుకున్నారు. ఆర్థిక అంశాలతో పాటు, బడ్జెట్ తదితర అంశాలను ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు చర్చించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కూడా పలు కీలక అంశాలను ఈ కమిటీలో చర్చించారు.

# డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపట్టిన కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు.

కర్నూలు పల్లె వెలుగు ....కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్ లో ఇద్దరు పట్టుబడ్డారు. కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కర్నూలు జెఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరి పై రూ. 10 వేల జరిమానా విధించారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన 6 మంది పై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. కర్నూలు జె ఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరి పై రూ. 1000 జరిమానా విధించారు.



# దసరాలోగా చేనేత సహకార ఎన్నికలు





**రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత**
**త్వరలో హెల్త్ ఇన్సూరెన్స్ అమలు**
**రూ.5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేస్తాం**
**3 నెలలకోసారి ఆప్కో ద్వారా చేనేత దుస్తుల కొనుగోలు**
**ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట**
**వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై విస్తృత ప్రచారం**
**సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగం : మంత్రి సవిత**

**విజయవాడ చీఫ్ బ్యూరో మే 14పల్లె వెలుగు** దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేతలకు త్వరలో హెల్త్ ఇన్స్యూరెన్స్ అమలు చేయనున్నామన్నారు. చేనేతల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, చేనేత దుస్తుల అమ్మకాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడలోని ఓ కన్వెన్షన్ సెంటర్ లో రాష్ట్రంలో నలుమూలల నుంచి వచ్చిన నేతన్నలతో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సవిత బుధవారం నాడు సమావేశమయ్యారు. ఈ సందరరేగా ఆమె చేనేత రంగ అభివ ృద్ధికి సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతల అభివ ృద్ధికి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు క ృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. నూతన డిజైన్ల తయారీలో శిక్షణ ఇస్తున్నామన్నారు. తయారైన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మినీ కస్టర్లు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం 92,724 మందికి రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నామన్నారు.

**దసరాలోగా సహకార సంఘ ఎన్నికలు** చేనేత సహకార సంఘాల బలోపేతానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా సహకార సంఘ ఎన్నికలు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం సమాయత్తమవుతోందన్నారు. దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటుతో పాటు నిద్రావస్థలో ఉన్న సంఘాలను క్రీయాశీలకంగా పనిచేసేటట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**3 నెలలకోసారి ఆప్కో ద్వారా కొనుగోలు** నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం నేతన్నల నుంచి ఆప్కో ద్వారా ఆరు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇకపై మూడు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు బకాయిలను కూడా విడతలవారీగా చెల్లించున్నామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద కేటాయించిన రూ.5 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు.

**ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట** ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ పార్కుల్లో యూనిట్ల స్థాపనకు నేతన్నలకే పెద్దపీట వేస్తున్నామన్నారు. వర్క్ షెడ్ల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో చేనేతలకు అదనంగా రూ.50 వేలు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ లో ఉన్న ఎన్.హెచ్.డి.ఎస్. రీజనల్ కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేసేలా సీఎం చంద్రబాబునాయుడు ద ృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. 90 శాతం సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందజేస్తామని, సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర?యుగమని మంత్రి సవిత తెలిపారు.

**వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై ప్రచారం** చేనేత అమ్మకాలు పెరిగేలా కూటమి ప్రభుత్వం రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలోనూ ఎగ్జిబిషన్లు ఏర్పాటుచేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. చేనేత దుస్తులకు మరింత ప్రాచుర్యం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో ఓ నిర?యం తీసుకోనున్నాయన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారంలో ఒకరోజు చేనేత దుస్తులు తప్పనిసరిగా ధరించేలా రెండు ప్రభుత్వాలు త్వరలో ఓ పిలుపునివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి నిధులు కేటాయింపు పెంచేలా సీఎం చంద్రబాబు ద ృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏపీ చేనేత రంగానికి ప్రాధాన్యమిచ్చారన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన వీవర్స్ శాల మాదిరిగా అన్ని జిల్లాల్లోనూ వీవర్స్ శాలలు ఏర్పాటు చేసి కార్మికులకు చేతినిండా పని కల్పిస్తామన్నారు.

**నేతన్నలకు జగన్ మోసం** 2019-24 మధ్య నేతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం నేతన్న నేస్తం పథకం మాత్రమే అమలు చేశారన్నారు. ఈ పథకం అమలులో కూడా వైసీపీకి అనుకూలమైన వారికే ప్రాధాన్యమిచ్చారన్నారు. నేతన్నల నైపుణ్యం పెంచేలా ఏనాడూ శిక్షణా శిబిరాలను, చేనేత అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లను సైతం నిర్వహించలేదన్నారు.

రాష్ట్రంలో 2.50 లక్షల చేనేత కుటుంబాలు ఉన్నాయని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. చేనేతలకు బడ్జెట్ లో కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ-కామర్స్ మాధ్యమంలో అమ్మకాలు జరపడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. నూతన డిజైన్ల కోసం స్థానిక చేనేత కార్మికుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. సంచార వాహనాల ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేనేత మరియు జౌళీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నిరంతరం పని కల్పించి మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాలు రాష్ట్ర ఆర్థికాభివ ృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత దుస్తుల స్టాళ్లను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి, సెర్ప్ సీఈవో కరుణ, ఆప్కో వీసీ అండ్ ఎండీ ఎం.విశ్వ, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ అబద్దయ్య, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు








# మద్యం అనర్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించండి

**జిల్లా స్థాయి కేర్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**





**వైయస్సార్ జిల్లా,చీఫ్ బ్యూరో మే 14: పల్లె వెలుగు** మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్త ృతంగా అవగాహన కల్పించాలని జిల్లా శ్రీధర్ చెరుకూరి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో కేర్ (కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్)కార్యక్రమం పై జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...ఆల్కహాల్ వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కేర్ కమిటీ ఏర్పాటయిందన్నారు.ప్రతి మద్యపాన వినియోగదారునికి వాటి వలన కలిగే అనారోగ్య సమస్యలను తెలియజేసే విధంగా మద్యం షాపుల్లో పంప్లీట్లు అందజేయాలని అధికారులకు సూచించారు. బాధ్యతాయుతమైన మద్యపాన వినియోగంపై అవగాహన సదస్సులు, చర్చా గోష్టులు,మాబ్లు, ప్రదర్శనలు, మద్యపానం లేని జీవిత ప్రయోజనాలను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆల్కహాల్ సంబంధిత చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో మద్యపాన వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. మైనర్లకు మద్యం విక్రయిస్తే మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రులలో ఆల్కహాల్ సంబంధిత ఆరోగ్య సమస్యలపై జిల్లా ఆరోగ్యశాఖ అవగాహన సెమినార్లు నిర్వహించాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ తో పాటు వారిలో మార్పు తేవాలన్నారు.పాఠశాల కళాశాలలో ఆల్కహాల్ వ్యతిరేక అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. యువతలో ఆల్కహాల్ దుష్ప్రభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వెనుకబడిన వర్గాల్లో పద్యపాన వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వఛరేద సంస్థలు యువత లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విదంగా క ృషి చేయాలన్నారు. ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ... గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మద్యపాన వినియోగం వల్ల కలిగే ఆనారోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్ర భావాలను వివరించాలని అన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్త ృత అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా కమిట్మెంట్ తో అధికారులు పనిచేయాలన్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపులపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా యువతలో మద్యాపాన వినియోగంపై కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు కేర్ కమిటీ సభ్యుల సూచించిన సలహాలు తీసుకొని మద్యపాన వినియోగంపై గట్టి చర్యలు చేపడతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషూద్దీన్, జిల్లా విద్యా ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, సోషల్ వెలోరే డిడి సరస్వతి, జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డా.హిమాదేవి, సూపర్డెంట్ ఆఫ్ సైక్రియాటిస్ట్ డా.వెంకట రాముడు,జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జమున, మనబంధు ఫౌండేషన్ శివారెడ్డి, మానవతా స్వఛరేద సేవా సంస్థ రామచంద్రారెడ్డి,ఎక్సైజ్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ఆదిక ప్రదాన్యత







**నంద్యాల ప్రతినిధి. మే 14 . పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు హెూమ్ గార్డ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ గారు హెూంగార్డ్ యూనిట్ల పరిశీలన నిమిత్తం నంద్యాల జిల్లాకు విచ్చేసి నేడు హెూంగార్డ్ కవాతును పర్యవేక్షించి వారి వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించారు. కవాతు చక్కగా ప్రదర్శన చేసిన 60 మంది హెూంగార్డులను అభినందించారు. అనంతరం హెూంగార్డులకు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. ఈ సందరరేగా కమాండెంట్ మాట్లాడుతూ హెూంగార్డ్ సంక్షేమానికి జిల్లా ఎస్పీ ఎంతగానో క ృషి చేస్తున్నారని మీ యొక్క సంక్షేమం కొరకు పోస్టల్ డిపార్ట్మెంట్ నందు నంద్యాల జిల్లాలోని ప్రతిఒక్క హెూంగార్డ్ కు వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీకి సుమారు 3,95,000/-రూపాయలను అందజేయడం జరిగిందిని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరూ దూరలవాట్లకు దూర%శీ%గా వుండి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఏదైనా అనుకోని ప్రమాదం సంబవించినప్పుడు డ్రైవింగ్ లైసెన్సు వుండటం వల్లన వచ్చే ఉపయోగాలు మరియు డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే వచ్చే నస్టాలు తెలియచేసారు. అలాగే ప్రతి ఒక్కరు %ఆవీజీజీదీ,ౄమీాదీ% పాలసీ లు తప్పకుండా రిన్యూవల్ చేసుకోవాలి.హెూంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో మరియు నేరాలను ఆరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హెూంగార్డ్స్ రాష్ట్రములో ప్రక ృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి. %ఠ% వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందరమేములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలియజేశారు. ఇదే విధంగా హెూంగార్డ్స్ తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి



నంద్యాల జిల్లా పోలీసు శాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నానని తెలిపారు.





# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**(శ్రీశైలం మే 14 పల్లె వెలుగు )**లోక కల్యాణం కోసం దేవస్థానం (14.05.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామ ృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



# ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి




## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** ..ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. తొలుత ముఖ్యమంత్రి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడి నుండి సి క్యాంప్ రైతు బజార్ లో ముఖ్యమంత్రి స్వఛ్ఛ ఆంధ్ర – స్వరా?ంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. రైతు బజార్ లో ముఖ్యమంత్రి ఇద్దరు పారిశుధ్య కార్మికులు, ఇద్దరు రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు..ఈ సారి స్వఛ్ఛ ఆంధ్ర – స్వరా?ంధ్ర థీమ్ " బీట్ ది హీట్" అనే అంశం వల్ల జరుగుతోందన్నారు..అందుకనుగుణంగా సి క్యాంపు రైతు బజార్ తో పాటు నగరంలో కూడా స్వఛ్ఛ ఆంధ్ర – స్వరా?ంధ్ర సందర్భంగా తగిన పారిశుధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రైతు బజార్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తారని,ఆదోని సబ్ కలెక్టర్ సహాయకులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు..ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సి క్యాంపు రైతు బజార్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రజా వేదిక లో పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో మాట్లాడతారని, అనంతరం ముఖ్యమంత్రి స్పీచ్ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ..అదేవిధంగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ విజన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. 3000 మంది ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. వేదిక ఇన్చార్జిగా జెడ్పి సీఈవో వ్యవహరిస్తారన్నారు.. బ్యాక్ డ్రాప్, సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. సీఎం పర్యటన సందర్భంగా పోలీస్ శాఖ తగిన బందోబస్త్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రజా వేదిక వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. అదే విధంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు రెండు పిజిఆర్ఎస్ కౌంటర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. సౌండ్ సిస్టమ్ అరేంజ్మెంట్, ఇంటర్నెట్ కనెక్షన్ లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు.. ప్రజలకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నీ ఆదేశించారు.. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు...మెడికల్ క్యాంప్ లు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ డిఎమ్హెచ్ఓ ను ఆదేశించారు.. పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్పీ, ఆర్డీఓ, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు...సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, అజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, కొండయ్య, అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తో కలిసి రైతు బజార్, కేంద్రీయ విద్యాలయ పక్కన ప్రజా వేదిక ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.. తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.. పర్యటనలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# శ్రీగిరి పై సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం మే 14 పల్లె వెలుగు** )దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (14.05.2025) శ్రీ డి. తిరుపతి మరియు వారి బృందం, కడప వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషిక వాహన, ఓం నమఃశివాయ, అయిగిరినందిని, భోశంభో... శివశంభో, తదితర గీతాలకు భావన, భాగ్యశ్రీ, లహరి, పూజిత, నరేంద్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ 56 పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




# మారెమ్మ జాతర సందర్భంగా నల్లవారిపల్లెలో ఎద్దుల బండలాగు పోటీలు





## విజేతలకు ఘన సత్కారం అందజేసిన నిర్వాహకులు

**రుద్రవరం ప్రతినిధి మే 14 (పల్లె వెలుగు** మండలంలోని నల్లవాగు పల్లెలో బుధవారం నాడు గ్రామ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మారెమ్మ తల్లి జాతర సందర్భంగా న్యూ కేటగిరీలో ఎద్దుల బండలాగు పోటీలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన పోటీదారులు పాల్గొన్నారు. ఎద్దులు లాగిన దూరం ఆధారంగా విజేతలు కింది విధంగా నిలిచారు: తాలరి పెద్దసరబయ్య %--% వనికందిన్నె, నంద్యాల జిల్లా 2700 మీటర్లు, సతీష్ కుమార్ రెడ్డి ఓబుళంపల్లె బయపరెడ్డి పోట్లపాడు, ప్రకాశం జిల్లా %--% 2616 మీటర్లు, తేజశ్వరరెడ్డి %--% ప్రోదుటూరు %ఢ% వేమారెడ్డి %--% నాగయపల్లె, కడప జిల్లా %--% 2407.08 మీటర్లు, కొండ సురేఖ %--% పోత్తురెడ్డిపల్లె, కడప జిల్లా %--% 2303.09 మీటర్లు, రాంచరణ్ %--% గొల్లపల్లి, కడప జిల్లా %--% 2100 మీటర్లు, నాగమోహన్ రెడ్డి %--% ఏ.కోడూరు %ఢ% మద్రాస్ బోయలకుంట్ల, నంద్యాల జిల్లా %--% 1839.02 మీటర్లు, రోలిమెడం %--% ఆలగనూరు, నంద్యాల జిల్లా %--% 1279.09 మీటర్లు (డ్రాప్), ఖాదర్ బాష %--% ఓబుళంపల్లె, నంద్యాల జిల్లా %--% 331.02 మీటర్లు దూరం లాగాయి. విజేతలకు వరుసగా రూ. 60,000, 40,000, 30,000, 20,000, 10,000, 8,000, 5,000, 4,000, 3,000 నగదు బహుమతులు నిర్వాహకులు అందజేశారు. ఈ పోటీలు గ్రామస్థుల అభిమానం, పోటీదారుల నైపుణ్యంతో విజయవంతంగా జరిగాయి. గ్రామ పెద్దలు, నిర్వాహకులు, యువత అందరూ కలిసి సమిష్టిగా నిర్వహించిన ఈ పోటీలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యపై స్పందించని రాజుపాలెం ఎంఇఓ లను సస్పెండ్ చేయాలి..

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...



**రాజుపాలెం పల్లె వెలుగు ప్రతినిధి మే 14** ప్రైవేట్ పాఠశాలల్లో 2009 విద్య హక్కు చట్టం ప్రకారం 25% బలహీనవర్గాల వారికి సంబంధిత ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు ఏర్పాటు చేయాలని నోటిఫికేషన్ వచ్చింది అయితే ఇంతవరకు మండల విద్యాశాఖ అధికారులు ప్రజలకు తెలియపరచకపోవడం చాలా దుర్మార్గమైన విషయం అని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ తెలియజేశారు, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజుపాలెం మండలంలోని ఎంఈఓ 1 ఎంఈఓ 2 ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతి ఉచిత విద్య అప్లై చేసుకోమని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి నెల కావస్తున్న ఇంతవరకు ఎంఈఓ 1 శివ జ్యోతి గారు గానీ ఎంఈఓ టు రామస్వామి రెడ్డి గాని ఇంతవరకు మండలంలో ఎక్కడే గాని ఉచిత విద్యకు అప్లై చేసుకోమని ప్రజలకు తెలియపరిచిన దాఖలాలు లేవని లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు అన్యాయం చేస్తూ న్యాయం చేయలేని ఇటువంటి అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని వారు విమర్శించారు, ఎంఈఓ లను ఏదైనా డౌట్ కోసం సామాన్య ప్రజలు కాల్ చేస్తే ఆఫీసుకు వచ్చి కనుక్కోమనడం విద్యాశాఖకే సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మండలంలో ఇద్దరు ఎంఈఓ లు ఏం చేస్తున్నారనేది చర్చనీయాంశంగా మారిందని వీరికి జీతాలు వృధా అని వారు విమర్శించారు,ఇంతవరకు ఉచిత విద్యపై స్పందించని రాజుపాలెం ఎంఈఓ లపై తక్షణమే సంబంధిత జిల్లా అధికారుల చర్యలు తీసుకొని వీరిని విధుల నుండి రిమూవ్ చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం...

# ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్ మే/15/ పల్లె వెలుగు** అంబేద్కర్ పూలే సేవా సమితి మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత రహీం శాలువా పూలమాల తో సన్మానించి కేక్ కట్ చేయించి సంజీవరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ చిస్తి నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్ష్మణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి జి వినోద్ కుమార్ లు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఒకప్పుడు ఈ దేశం వెళ్లాలంటే హడల్... ఇప్పుడలా కాదు!

ఆఫ్రికాలోని అతిపెద్ద దేశమైన అల్జీరియా, తన విస్తారమైన సహారా ఎడారి అందాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ పర్యాటక రంగంలో దూసుకుపోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దశాబ్దాల స్వీయ-ఆధారిత విధానం తర్వాత, ఇప్పుడు పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు వస్తోంది. దేశంలోని 83% భూభాగం సహారా ఎడారితో నిండి ఉండటం గమనార్హం. ఒకప్పుడు అల్జీరియా వెళ్లాలంటే ఈ ఎడారి కారణంగా పర్యాటకులు వామ్మో అనే వాళ్లు. ఈ ఎడారిలో అడుగుపెడితే దారి తెన్నూ లేకుండా ప్రయాణిస్తూ మృత్యువుకు చేరువ అయ్యేవాళ్లు. అయితే, ఇప్పుపుడు అల్జీరియా ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పర్యాటకుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

**ప్రభుత్వ ప్రణాళికలు, పెరుగుతున్న పర్యాటకులు:** అల్జీరియా ప్రభుత్వం 'టూరిజం డెవలప్‌మెంట్ మాస్టర్ ప్లాన్ 2030' ద్వారా దేశాన్ని ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చాలని సంకల్పించింది. ఇందులో భాగంగా, జనవరి 2023లో 'వీసా ఆన్ అరైవల్' విధానాన్ని ప్రవేశపెట్టింది. సహారాను సందర్శించాలనుకునే విదేశీ పర్యాటకులకు ఇది ఎంతగానో ఉపకరిస్తోంది. ఈ చర్యల ఫలితంగా, 2023లో దేశానికి సుమారు 33 లక్షల మంది పర్యాటకులు రాగా, వీరిలో 22 లక్షల మంది విదేశీయులు. ఇది గత ఏడాదితో పోలిస్తే విదేశీ పర్యాటకుల సంఖ్యలో 65% పెరుగుదల. 2030 నాటికి 1.2 కోట్ల మంది అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యమని రాయిటర్స్ నివేదించింది.

**సహారా అదుతేలు – తాస్సిలి ఎన్'అజ్జెర్**

అల్జీరియా పర్యాటకానికి ప్రధాన ఆకర్షణ సహారా ఎడారిలోని తాస్సిలి ఎన్'అజ్జెర్ నేషనల్ పార్క్. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన ఈ పార్క్, రాతి అడవులతో కూడిన అదుతేమైన ఇసుకరాయి నిర్మాణాలకు ప్రసిద్ధి. ఇక్కడ క్రీస్తుపూర్వం 10,000 నాటి సుమారు 15,000 ప్రాచీన చిత్రాలు మరియు చెక్కడాలు ఉన్నాయి. వీటిని ప్రపంచంలోనే అతిపెద్ద బహిరంగ మ్యూజియంగా పరిగణిస్తారు. ఈ చిత్రాలు ఆనాటి జీవనశైలిని, జంతుజాలాన్ని కళ్లకు కడతాయి.

# ఎర్రగుంట్ల మండలం మాలపాడు గ్రామంలో స్మశాన రోడ్డుపై సమస్యలు జనసేన నాయకుల ఫిర్యాదు





**ఎర్రగుంట్ల పల్లె వెలుగు ప్రతినిధి మే 14** జమ్మలమడుగు నియోజక ˇవర్గంలోని ఎర్రగుంట్ల మండలం మాలపాడు గ్రామంలో స్మశానానికి వెళ్లే మార్గం ముళ్ళ చెట్లతో నిండిపోయి, అత్యంత దారుణ పరిస్థితిలో ఉంది. దీంతో గ్రామంలో మరణాలు సంభవించినపుడు శవాలను స్మశానానికి తరలించడం గ్రామస్థులకు ? సవాలుగా మారింది. అంతేకాకుండా, గ్రామంలో వ్యక్తిగత వాడుక చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ, జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ గారి ఆదేశాల మేరకు మాలపాడు గ్రామ జనసేన నాయకుడు ఈ. ఆదినారాయణ గారు ఎర్రగుంట్ల మండల విస్తరణ అధికారి శ్రీ %బా%. రంతులయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదు.

**దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే రెట్రో ఫి టెడ్ మోటార్ వాహనాలు పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా ప్రతినిధి మే 14 పల్లె వెలుగు వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం లో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవ ృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 6 దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను అంది%శీ%చే%శీ%దుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడం లో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివ ృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్..

**- ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులనే అని మరిచిపోవద్దు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యములో ఉపాధ్యాక్షులకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ..**



ములుగు జిల్లా ప్రతినిధి మే 14 పల్లె వెలుగు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి మోడల్ స్కూల్లో అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులకు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకలింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ జిల్లా విద్యా శాఖ అధికారి ఫణిని తో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..





**- అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది.**
**- ప్రభుత్వం అధికారులు ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.**
**- ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.**
**- తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి సీతక్క...**

ములుగు జిల్లా ప్రతినిధి మే 14 (పల్లె వెలుగు ఏటూరునగరం మండలం గోగుపల్లి గ్రామంలో లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివ ృద్ధి గ్రామీణనీటి సరఫరా శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్నీ కూడా ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది....... ఆరుగాలం కష్టం చేసి రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిన ముద్ద కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు

ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది.....

పంట నష్ట పరిహారం ఎంతైనా ప్రభుత్వంమే చెల్లిస్తుంది.... నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుంది జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కడెక్కడ వరి ధాన్యం ఉన్న యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న

## పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**అమ్మవార్లకు ఎత్తుబంగారం , తల్లులకు చీరె సారే , సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు......**

ములుగు జిల్లా బ్యూరో : పల్లె వెలుగు) మే 14 : బుధవారం తాడ్వాయి మండలం , మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు , సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు , అనంతరం అమ్మవార్లకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల దేవేందర్ గారితో , కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలసి ఎత్తుబంగారం , తల్లులకు చీరె సారే , పసుపు కుంకుమ కొబ్బరీ కాయలు సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించిన తెలంగాణ రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క గారు

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ , వివిధ మండలాల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు , మండల నాయకులు , యువజన నాయకులు మహిళా నాయకురాలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# జిల్లా పాఠ్యపుస్తకాల గోదాంను సందర్శించిన ఆర్ జే డి, డిఇఓ.



కేసముద్రం, మే 14 పల్లె వెలుగు : కేసముద్రం విలేజ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల మహబూబాబాద్ జిల్లా పాఠ్య పుస్తకాల గోదాంను ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి బుధవారం జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ జే డి జిల్లా మేనేజర్ కు పలు అంశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. డీఈవో డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మే 20 నుండి జిల్లాలోని వివిధ మండలాలకు జిల్లా పాయింట్ నుండి పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పాఠ్య పుస్తకాల గోదాం మేనేజర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాకు రావలసిన 3 లక్షల 19 వేల 660 పుస్తకాలలో 2 లక్షల 21 వేల 880 వచ్చాయని, ఇంకా 97 వేల 780 పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠ్యపుస్తకాల పంపిణీ కేంద్రం స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా మహాసభల కరపత్రం విడుదల.




కేసముద్రం, మే 14 పల్లె వెలుగు మే 18న కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో జరిగే సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్, సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్, చొప్పరి శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సంస్కరణ పేరుతో చట్టాలను సవరించి కార్మికుల శ్రమను అప్పనంగా దోచుకునేందుకు కుట్ర పడుతుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ దానిని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. కేసముద్రంలో జరిగే జిల్లా మహాసభలలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని ఐదు ఎంఎల్ఎస్ పాయింట్ నుండి హమాలీ కార్మికులతో పాటు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ సారధి రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమ బిక్షపతి హాజరవుతారన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వడ్డేబోయిన లక్ష్మీనర్సయ్య, రాజబోయిన శ్రీను, నరముల యాకయ్య, బిచ్చు, రాజు, యాకయ్య, రెంటాల వెంకన్న, నగేష్, తాటికాయల యాకయ్య, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే గ్రామీణ సడక్ బందును జయప్రదం చేయాలి.




కేసముద్రం, మే 14( పల్లె వెలుగు): ఈనెల 20న జరిగే గ్రామీణ సడక్ బందును జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం రోజున కల్వల గ్రామంలో సిఐటియు అనుబంధ ఐకెపి హమాలి, కూలీలతో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, సీనియర్ నాయకులు చాగంటి కిషన్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంటే చాప కింద నీరులా పెట్టుబడిదారులకు, వ్యాపార వర్గానికి లాభం చేకూర్చే విధంగా కార్మికులకు నష్టం చేకూర్చే విధంగా ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్త అన్ని కార్మిక వర్గాల పిలుపుమేరకు ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త గ్రామీణ సడక్ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందిపాటి విజేందర్, రాజు, వెంకన్న, చంద్రమ్మ, సత్తయ్య, అరుణ్, హనుమంతు, మల్లయ్య, అనిల్, బిక్షం, జయమ్మ, బద్రు, లాలు, బిచ్చ, యాకయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య కేసును ఛేదించిన పోలీసులు

ప్రకాశం జిల్లా టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్వగ్రామంలో ఆధిపత్య పోరు కారణంగానే వీరయ్య చౌదరిని హత్య చేశారని జిల్లా ఎస్పీ దామోదర్ వెల్లడించారు. తాజాగా, ఈ కేసులో 9 మందిని అరెస్ట్ చేశారు. ఇవాళ నిందితులను ఎస్పీ దామోదర్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నలుగురు వ్యక్తులు హత్య చేశారని వెల్లడించారు. దాదాపు 50 కత్తిపోట్లతో వీరయ్య చౌదరి ప్రాణాలు విడిచాడని తెలిపారు. వీరయ్య చౌదరి హత్యకు రాజకీయ కారణాలు కూడా ఉన్నాయని, అతడి ఎదుగుదల చూసి కొందరు ఈర్ష్య చెందారని ఎస్పీ తెలిపారు. దానికితోడు గ్రామంలో ఇసుక వ్యవహారంలో ఆధిపత్య పోరు ఉందని చెప్పారు. ఇక కేసు గురించి చెబుతూ, వీరయ్య చౌదరి హత్యకు ఆళ్ల సాంబయ్య అనే వ్యక్తి ప్రణాళిక రచించాడని వెల్లడించారు. సాంబయ్య ఓ వాస్తు సిద్ధాంతి అని తెలిపారు. వినోద్ అనే వ్యక్తి ద్వారా హత్య కుట్ర అమలు చేశారని వివరించారు. వీరయ్య వల్ల ప్రాబల్యం కోల్పోతున్నట్టు సాంబయ్య గుర్తించాడని, అతడికి వ్యతిరేకంగా రాజకీయ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

# పౌల్ట్రీ రంగంలో రైతులు అనుసరించాల్సిన సాంకేతికతను వివరించిన సీఎం చంద్రబాబు నాయుడు







**విజయవాడ చీఫ్ బ్యూరో మే 14 పల్లె వెలుగు** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీఎఫ్ఎస్టీ సహకారంతో మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో బుధవారం టెక్ %ూ×% 2.0 కాన్క్లేవ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మేధోమథనం వర్క్ షాపు నిర్వహించారు. రాష్ట్రంలో లైవ్ స్టాక్ పరిస్థితి ఎట్లా ఉంది, రైతుల భాగస్వామ్యం, ఏ విధంగా పురోభివ ృద్ధి సాధించాలి, రైతులకు లాబాలను ఎలా తీసుకురావాలి అనే విషయాలపై చర్చించడం జరిగింది. రెండో రోజు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వివిధ స్టార్టప్ ప్రతినిధులు ముఖ్యంగా పౌల్ట్రీ రంగంలో రైతులు అనుసరించాల్సిన సాంకేతికతను, డైరీ స్టార్టప్, పిగ్గరీ స్టార్టప్ లాంటి వాటిపై ప్రజెంటేషన్ ను అందించారు. రాష్ట్రంలో పశువుల పెంపకంలో రైతులు చేపడుతున్న విధానాలు, గొర్రెలు, మేకల పెంపకంలో తమ అనుభవాలను రైతులు వివరించారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి రైతులకు ఏవిధంగా లాభం చేకూరుతుంది, రైతులకు ఎంత మేరకు ప్రయోజనం కలుగుతుందో అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వివిధ పథకాల ద్వారా అందిస్తున్న సహకారంపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఉన్న మంచి స్టార్టప్ లను రాష్ట్రంలో కూడా అమలు చేసి రైతాంగానికి మేలు చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు. ముందుగా ముఖ్యమంత్రి అధికారులతో కలిసి మూడు పుస్తకాలను ఆవిష్కరిచడం జరిగింది. అనంతరం బయో లుంపివ్యాక్సిన్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. (పశువుల్లో స్కిన్ డిసీజ్ వాక్సిన్) ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్ మెంట్ మరియు ఫిషరీస్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర నాయుడు, జీఎఫ్ఎస్టీ డెరెక్టర్లు ఠక్కర్, కుటుంబరావు, సీఈవో సంజీవరావు, పశువుల పెంపకం రైతులు, వివిధ స్టార్టప్ ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట సాగుదారు హక్కు పత్రం తీసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి

**మహానంది, పల్లె వెలుగు** కౌలుకు తీసుకున్న ప్రతి రైతు పంట సాగు దారు హక్కు పత్రం తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి సూచించారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..కౌలు రైతులకు సీసీఆర్సి కార్డు ఉంటేనే అన్నదాత సుఖీభవ,పంటల బీమా,పంట నష్టపరిహారం,రైతులు కనీస మద్దతు ధరకు తమ పంటను అమ్ముకోవడానికి,తదితర వ్యవసాయ సంక్షేమ పథకాలు పొందడానికి అర్హులవుతారని తెలిపారు. ఈ పత్రంపై కౌలు రైతు బ్యాంకు నుండి పంట రుణం పొందవచ్చుఅని,సీసీఆర్సి కార్డు కొరకు సొంత రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్ ,వన్ బి ,భూ యజమాని, కౌలు రైతుల ఆధార్ కార్డు జిరాక్సులు, కౌలు రైతు పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకొని గ్రామ రెవిన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కౌలు కార్డు కాలపరిమితి 11 నెలలు ఉంటుందని,భూ యజమాని సాగుదారు హక్కు పత్రం పైన సంతకం పెట్టడం వలన అతని భూహక్కులకు ఎటువంటి భంగం కలగదన్నారు. కౌలు రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి కౌలు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి అక్బర్,వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి,సత్యనారాయణమ్మ గ్రామ ఉద్యాన అధికారి మౌనిక రైతులు పాల్గొన్నారు.




# పి4 విధానం అమల్లో అధికారుల భాగస్వామ్యం ముఖ్యం




## జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ శ

**ఎన్టీఆర్ జిల్లాచీఫ్ బ్యూరో, మే 14పల్లె వెలుగు** బంగారు కుటుంబాల మార్గదర్శకుల ఎంపికకు ప్రత్యేకంగా రూపొందించిన ఫార్మాట్లో పూర్తి వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ భాగస్వామ్యం) అమలులో భాగంగా బంగారు కుటుంబం- మార్గదర్శి, కుటుంబ సమగ్ర సమాచార వివరాల నమోదుపై బుధవారం ఎంపీడీవోలు, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్ఎం,మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ కలెక్టరేట్ నుండి వీడియో కానారేన్స్ నిర్వహించారు ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికాన్ని సమూలంగా నిర్మూలిద్దామనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ప్రవేశపెట్టిన పీ4 విధానం అమల్లో అధికారుల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే జిల్లాలోని 604 సచివాలయాల పరిధిలో 86వేల 398 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని అన్నారు. వీటిలో నగరపాలక సంస్థ పరిధిలోని 286 సచివాలయాల పరిధిలో 46వేల 169 కుటుంబాలు ఉన్నాయన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన ఫార్మాట్లో నమోదు చేసేలా ఫ్లాష్ సర్వే జరగాలన్నారు. పి 4లో ప్రతి కుటుంబం యొక్క వివరాలు సమగ్రంగా తయారుచేసి సిద్ధం చేయాలన్నారు. అదే సమయంలో మార్గదర్శకుల మ్యాపింగ్ నిర్వహించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా మన జిల్లాలోనే సమగ్ర వివరాల నివేదికతో సిద్ధంగా ఉండి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలనన్నారు. ప్రతి మండలంలోని సచివాలయాల పరిధిలో వివరాలను నమోదు చేయవలసి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఫార్మేట్లో ముఖ్యంగా బేసిక్ ఫ్యామిలీ డేటా ,ప్రస్తుత సామాజిక ఆర్థిక పరిస్థితులు, వారి అవసరాలు, జీవనోపాధి మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలు ఔత్సాహిక మార్గదర్శకుల ఎంపిక తో సూక్ష్మస్థాయిలో మ్యాపింగ్ రూపొందించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ముందుగానే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సిద్ధం చేయడం ద్వారా ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేద వర్గాలకు అందించే సహాయం పూర్తిస్థాయిలో సద్వినియోగం అవుతుందని, తద్వారా స్వరా?ంధ్ర విజన్ 2047 లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలి.






## మంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అనంతపురం చీఫ్ బ్యూరో , మే 14 పల్లె వెలుగు** రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌరవ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 15, 16, 17 వ తేదీలలో అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా గుత్తి మండలం బేతాపల్లిలో పర్యటిస్తుండగా, గ్రామం వద్ద హెలిప్యాడ్, సభా వేదిక మరియు రెన్యూ విండ్ ఎనర్జీ (జెఎఎంబి) ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.లి ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ ను వెంటనే సిద్ధం చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, మంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. సభ ప్రాంగణం వద్దగల హై టెన్షన్ టవర్ వద్ద బార్కెట్స్ ఏర్పాటు చేయాలని ఆర్.అండ్.బి అధికారులను, అటువైపు ఎవరిని వెళ్లకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మంత్రి పర్యటనపై ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లపై తగు సూచనలు, సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ఓబులేసు, ఆర్.అండ్.బి అధికారులు, పోలీసు అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో వైఎస్ఆర్ నాయకులు



**నందవరం పల్లె వెలుగు మే 14** నందవరం మండల పరిధిలోని మిట్ట సోమాపురం గ్రామంలో జరిగిన మండల సోషల్ మీడియా సభ్యులు బొజ్జన్న తమ్ముడి వివాహ మహోత్సవంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ శివారెడ్డి గౌడ్ , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుకలో గ్రామనాయకులు, పార్టీ కార్యకర్తలు, బంధువులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ.



**మహానంది మే 14 పల్లె వెలుగు):-** మహానంది మండలంలో పచ్చి రొట్టె విత్తనాలైన జీలుగ విత్తనాలను గురువారం నుండి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి తెలిపారు. మహానంది మండలానికి 330 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను కేటాయించడం జరిగిందన్నారు. జీలుగ విత్తనాలు కావలసిన రైతులు మొదట రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది జీలుగ విత్తనాలు కావలసిన రైతులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని,రైతులు పొలం పాస్ బుక్కు,ఆధార్ కార్డుతో రైతు సేవా కేంద్రాలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలను అందిస్తున్నామని,క్వింటా జీలుగ విత్తనాల పూర్తి ధర రూ.12,300 ఉంటుందని,సబ్సిడీ రూ. 6,150 పోగా, రూ.6,150 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక రైతుకు ఎకరాకు 10 కేజీల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాలు ఉన్న రైతుకు 50 కేజీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూసారం రోజురోజుకు తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ విత్తనాలను నేలలో కలియదున్నుట ద్వారా భూసారం పెరిగి అధిక దిగుబడులు వచ్చేటువంటి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల కొరత కూడా అధికంగా ఉందన్నారు. జీలుగను పచ్చిరొట్ట ఎరువు రూపంలో సేంద్రీయ ఎరువుగా వాడుట ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవాలని రైతులకు తెలియజేశారు.

# పొరుగు సేవల సిబ్బంది 5 గురు వర్క్ ఇన్స్పెక్టర్లను విధులనుండి తొలగింపు



**ఏలూరు, చీఫ్ బ్యూరోమే 14: పల్లె వెలుగు** ఏలూరు జిల్లా నూజివీడు మండలం సుంకొల్లు గ్రామములో గ ృహ నిర్మాణ లబ్ధిదారులకు అందవలసిన సామగ్రి ప్రక్కదారి పట్టినదని వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వారి ఆదేశాల మేరకు అధికారులు దర్యాప్తు జరిపి 2,450 బస్తాల సిమెంటు మరియు 11,952 కెజీల స్టీలు లబ్దిదారులకు అందలేదని వీటి విలువ వెరసి రూ. 16,52,895/- లుగా ధ్రువీకరించిన పిదప గ ృహ నిర్మాణ సంస్థ గోదాముల నుండి సిమెంట్ స్టీల్ విడుదల చేసిన పొరుగు సేవల సిబ్బంది 5 గురు వర్క్ ఇన్స్పెక్టర్లను విధులనుండి తొలగిస్తూ వారి నుండి ఈ మొత్తము ను రికవరీ చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ ృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి జి.వి.వి.సత్యనారాయణ తెలిపారు. సదరు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై తగిన చర్యలు తీసుకోవలసిన పర్యవేక్షక ఇంజనీరు, పంచాయతీ రాజ్ శాఖ, ఏలూరు వారిని ఆదేశించడమైనదన్నారు.

# గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక సందర్భంగా వైసీపీకి గట్టి షాక్

## గాండ్లపెంట టీడీపీ ఎంపీపీ అభ్యర్థిగా సోమశేఖర్ రెడ్డి ప్రకటించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట

**అనంతపురం చీఫ్ బ్యూరో , మే 14, పల్లె వెలుగు** శ్రీ సత్య సాయి జిల్లా గాండ్ల పెంటలో వైసీపీకి ఎదురు దెబ్బ తగిలింది. వైసీపీకి చెందిన గాండ్లపెంట ఇంచార్జ్ ఎంపీపీ గంగోజమ్మ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన గంగోజమ్మకు టిడిపి కండువా కప్పి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జరిగే ఎంపీపీ టీడీపీ అభ్యర్థిగా సోమశేఖర్ రెడ్డిని ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైసిపి పార్టీ విధానాల పట్ల విసిగి చెందిన సొంత పార్టీ నాయకులు టిడిపిలో చేరుతున్నారు అందులో భాగంగా గార్లపెంట ఇంచార్జ ఎంపీపీ గంగోజమ్మ టిడిపిలోకి చేరిందన్నారు. తమపై విశ్వాసంతో పార్టీలోకి చేరిన ఇంచార్జ్ ఎంపీపీకి సముచితమైన స్థానం కల్పిస్తామని ఈ సందరరేగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అభ్యర్థి సోమశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇరాన్, టిడిపి సీనియర్ నాయకులు వెంకటరమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అనుకోని విపత్తు సంభవిస్తే.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. నగరంలోని రాజహంస అపార్ట్మెంట్ లో ప్రభుత్వ శాఖల మాక్ డ్రిల్..

**అనంతపురం, చీఫ్ బ్యూరో మే 14 పల్లె వెలుగు** అనుకోని విపత్తు సంభవిస్తే.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ దగ్గరలో ఉన్న రాజహంస అపార్ట్మెంట్ లో జిల్లా ఫైర్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ శాఖల మాక్ డ్రిల్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకస్మాత్తుగా ఏదైనా విపత్తుసంభవిస్తే...విపత్కర, సంక్షోభ పరిస్థితులు ఎదురైతే....యుద్ధం వల్ల బాంబులు పడి లేదా గ్యాస్ లీక్, షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటే..అలాంటి సమయంలో ప్రభుత్వం ఏవిధమైన సహాయ చర్యలు తీసుకుంటుందీ, వివిధ ప్రభుత్వ శాఖలు ఎటువంటి చర్యలు చేపడతాయి..ఆయా శాఖల సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను ఏవిధంగా కాపాడతారు...అన్న అంశాలను కళ్లకు కట్టినట్టు చేసి చూపించారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని రాజహంస అపార్ట్మెంట్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. అపార్ట్మెంట్లో 77 కుటుంబాలు ఉంటే 400 నుంచి 500 దాకా జనాభా ఉంటుందని, ఇలాంటి కాంపాక్ట్ స్థలాల్లో మానవ నష్టాలు ఉండే అవకాశాలుంటాయని, అప్పుడు బాంబు పేలితే, ఆ భవనం కూలిపోతే ఏం చేయాలి, సైరన్ మోగినప్పటి నుంచి చివరికి వారు రెస్క్యూ చేసి హాస్పిటల్ కి చేర్చే దాకా వివిధ రకాల డ్రిల్స్ ని మొదటి అధికారులు చూపించడం జరిగిందన్నారు. వినూత్నమైన పరికరాల గురించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు కూడా డ్రిల్ గురించి నేర్చుకున్నారన్నారు. తరువాత ఇక్కడున్న పౌరులచేత రెస్క్యూ చేయించడం జరిగిందని తెలిపారు. మాక్ డ్రిల్ పట్ల పిల్లలు, యువకులకి ఎక్కువగా అవగాహన రావాలని క్విజ్ క్విజ్ పోటీలను నిర్వహించామని, ఖచ్చితమైన సమాధానం ఇచ్చిన వారికి బహుమతులు కూడా ఇచ్చామన్నారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సీజ్ ఫైర్ ఉన్నా సరే ప్రజలందరూ కూడా అప్రమత్తంగా



ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం యంత్రాంగం వచ్చినప్పుడు వారికి ఎలా సహకరించాలి అనేది తెలుసుకోవాలన్నారు.- ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్డిఆర్ఎఫ్, జిల్లా ఫైర్ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు బీమా యోజనను కల్పించండి:ఎంపీడీవో రామారావు.




**అమరాపురం పల్లె వెలుగు మే14:** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రామారావు ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు బీమా యోవజన సురక్ష పథకాన్ని అమలు చేసేలా అధికారులు చొరవ వ తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా కూలీలు ఎంతమంది పనిచేస్తున్నారు. వారికి బిల్లులు సక్రమంగా వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కూలీల శాతం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జగదీష్, ఇన్సూరెన్స్ కంపెనీ నుండి అశోక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో కురిసిన భారీ వర్షం!

### వాగు ఉప్పొంగి కొట్టుకపోయిన వరి ధాన్యం ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులకు భారీ నష్టం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంతో రైతులకు నష్టం వాటిల్లింది

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు), మే 14** ములుగు జిల్లాలో బుధవారం ఉదయం రెండు గంటలకు మొదలైన వర్షానికి గాడ నిద్రలో ఉన్న రైతులు హుటా హుటిన వెళ్లేసరికి భారీ వర్షానికి కల్లాల్లో ఆరబోసుకున్న వరిధాన్యం వరదకు కొట్టుకు పోయి రైతులు లబోదిబోమని మొత్తుకున్నా వరుణుడు ఆగక పలువురు రైతులు ధాన్యం రాశులపై బస్తాలపై పరదాలు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు. భారీ వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని చూస్తూ రైతు కన్నీరు పెట్టుకున్నాడు ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండలం గోగుపల్లి లో రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి జీడి వాగు పొంగి 200 ఎకరాల మేర వరి ధాన్యం కొట్టుకపో యింది.. అలాగే ములుగు జిల్లా కేంద్రంలో దీంతోపాటు తంగేడు స్టేడియంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగులు కేంద్రంలో ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షానికి తడవడంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. వర్షంలో సైతం ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. ఆరబోసుకున్న రాసుల చుట్టూ నీళ్లు చేరకుండా కాలువలు తీశారు.



అధికారులు రైతులకు నష్టం కలుగకుండా కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని.



## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) మే 14 :** రాయినిగూడెం గ్రామంలో రాస్తారోకో. ములుగు. ములుగు మండలంలోని రాయినిగూడెం అంకన్న గూడెం సర్వాపూర్ ఆయా గ్రామాల ఐకెపి సెంటర్లను. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ధాన్యం సెంటర్లలో. సుమారు గత 20 రోజులుగా. రైతులు ధాన్యాన్ని ఆరబోసి. ప్రభుత్వ షరతులకు అనుగుణంగా తూర్పాల బోసి. 20 రోజులు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం మూలంగా అకాల వర్షాల మూలంగా ధాన్యం తడవడం జరిగిందన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆయా సెంటర్లో పరిశీలించి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎండి అంజాద్ భాషా పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం. సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా సకాలంలో లారీలు రాక అకాల వర్షం వల్ల రైతుల ధాన్యం తడిసిందన్నారు. కావున ప్రభుత్వమే తడిసిన ధాన్యాన్ని మరియు మొక్కలను రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు రైతులను ఆదుకోవాలని అన్నారు. ములుగు మండలం రాయని గూడెం గ్రామంలో రహదారి పైన రాస్తారోకో చేసి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సకాలంలో లారీలను పంపించి ధాన్యమును కొనుగోలు చేయాలని లేనిచో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వాన్ని. ఈ పరిశీలన రాస్తారోకో కార్యక్రమంలో రైతులు రైతు సంఘం నాయకులు సుమారు 100 మంది పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు. తవిటి నారాయణ. మంకిడి క ృష?య్య. గొంది సాంబయ్య. వాసం తిరుపతి. ఆగమైన పోతయ్య. సాంబయ్య. ఇక ఎల్లారి. రామారావు. లక్ష్మి సమ్మక్క. కొట్టం సమ్మయ్య. సంపత్. రవి. తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు అందాలను తిలకించిన సుందరిమణులు

### ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయ శిల్ప సౌందర్యాన్ని తిలకించి వారు మంత్రముగ్ధులయ్యారు.



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మీ 14 :** ప్రపంచ సుందరి-2025 పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులు భారతీయ సంస్క ృతి, వారసత్వాలను ఆస్వాదించే పర్యటనలో భాగంగా బుధవారం చారిత్రక నగరమైన ఓరుగల్లులో అడుగుపెట్టారు. తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఆడి, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయ శిల్ప సౌందర్యాన్ని తిలకించి వారు మంత్రముగ్ధులయ్యారు. ఈ పర్యటనకు జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వరంగల్‌కు చేరుకున్న ఈ అందాల బ ృందానికి హన్మకొండలోని హరిత కాకతీయ రిసార్టు వద్ద ఘనస్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, స్థానిక మహిళలు సంప్రదాయ పద్ధతిలో మేళతాళాలు, బతుకమ్మలతో వారిని ఆహ్వానించారు. అనంతరం, హరిత కాకతీయ ప్రాంగణంలో స్థానిక మహిళలతో కలిసి ఈ సుందరీమణులు బతుకమ్మ ఆడారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు.



# భారీ వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## తుమ్మల వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు



**ములుగు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మే 14:** ఎటునాగారం మండలం గోగువెల్లి లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు న పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా తుమ్మల వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ ఈరోజు కురిసిన భారీ వర్షానికి జీడివాగు ఉప్పొంగి ప్రక్కన ధాన్యం పోసుకున్న సుమారు 50 మంది రైతుల వడ్లు తడిసి ముద్దయినయని ఈసం నారాయణ అనే రైతు మూడు ఎకరాల ధాన్యం కొట్టుకపోయిందని అంతేకాకుండా ఈసం రమేష్ 8 ఎకరాల సన్నధాన్యం తడిసి ముద్దయిందని దాదాపు 50 మంది రైతుల ధాన్యం మొత్తం కూడా తడిసిపోయిందని పేర్కొన్నారు జిల్లాలో రైతులకు మార్కెట్ సౌకర్యం లేక ఒడ్లు ఆరబోసుకునే అవకాశం లేక రైతులు ఎక్కడ వీలుంటే అక్కడే ఒడ్లు ఆరబోసుకుంటున్నారని పేర్కొన్నారు రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈరోజు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు .ఈ రోజున జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం పడడంతో కళ్ళల్లో ఆరబెట్టుకున్న ఆరబెట్టిన ధాన్యం మొత్తం కూడా తడిసిపోయిందని పేర్కొన్నారు వెంటనే తడిసిన ధాన్యం ప్రభుత్వం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు జిల్లాలో ఇప్పటికే రెండుసార్లు కురిసిన వడగండ్ల వరకు రైతులు దెబ్బతిన్నారని వారికి ఈ రోజు కూడా నష్టపరిహారం అందలేదని వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు పక్క రాష్ట్రంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిందని ,సంపన్న రాష్ట్రంలో ఈరోజు రైతులకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, ఈరోజు జిల్లాలో తడిచిన ధాన్యం తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వం తరుగు లేకుండా కొనాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వడకాపురం సారయ్య ,ఎండి యాకూబ్, రైతులు తుమ్మల రామ్ రెడ్డి, యానాల నర్సిరెడ్డి, ఈసం నారాయణ ,ఎలుక పెల్లి వేణు ,గోగు పెల్లి రైతులు పాల్గొన్నారులి



# ఆ విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గవద్దు: సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని జలసౌధ ప్రాంగణంలో నిర్వహించిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో భాగంగా, నీటిపారుదల శాఖలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈ), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లకు (జేటీవో) ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ప్రాజెక్టుల విషయంలో పటిష్టతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే నెహ్రూ ఆంధ్రప్రదేశ్‌లో భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. "నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టుల ద్వారానే ఇప్పటికీ మనకు నీరు అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులు ఎన్నో వరదలను తట్టుకుని నిలబడ్డాయి" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కుంగిపోయింది. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి ఘటన జరగలేదు. ఈ ప్రాజెక్టు ద్వారా అదనంగా ఒక్క వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా ప్రాజెక్టును నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది" అని ఆరోపించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com